


## ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 01, ఏప్రిల్ 2026 16 పేజీలు

# సన్న బియ్యం పంపిణీకి.. సర్వం సిద్ధం




- ఒకేసారి మూడు నెలల రేషన్.. కార్డుదారులకు భారీ ఊరట
- నేటి నుంచే పంపిణీ.. నెలాఖరు వరకు కొనసాగింపు
- క్యూలకు చెక్.. ఇంటికే అన్నభరోసా
- సన్న బియ్యంతో ప్రభుత్వానికి పాజిటివ్ టాక్
- డీలర్లకు డబుల్ టెన్షన్.. భారీ పంపిణీ భారం
- 7.94 లక్షల కార్డులకు లబ్ధి.. జిల్లాలో పెద్ద ఆపరేషన్
- రేషన్ షాపుల్లో స్టాక్ రెడీ.. పంపిణీకి గ్రీన్ సిగ్నల్
- ఎండల నుంచి ఉపశమనం.. కేంద్రం కీలక నిర్ణయం
- ఒక్కో వ్యక్తికి 18 కేజీలు.. మూడు నెలల లెక్క ఒకేసారి
- అంత్యోదయ కార్డులకు 105 కేజీలు.. భారీ సరఫరా
- నెలంతా సమయం.. ఆందోళన వద్దంటున్న అధికారులు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** మండే ఎండల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం తీసుకున్న కీలక నిర్ణయం నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీకి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి అందించే ప్రక్రియ నేటి నుంచే ప్రారంభమై ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనుంది. ఎండల్లో రేషన్ కోసం క్యూల్లో నిలబడాల్సిన ఇబ్బందులు తగ్గించేందుకు తీసుకున్న ఈ నిర్ణయం కార్డుదారులకు పెద్ద ఊరటనిచ్చేలా మారింది. గత సంవత్సరం వానకాలంలో అమలు చేసిన విధానాన్ని ఈసారి ఎండల దృష్ట్యా అమలు చేస్తుండటం విశేషం.

### రేషన్ షాపుల్లో నిల్వలు పూర్తి..

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని రేషన్ దుకాణాలకు మూడు నెలల బియ్యం సరఫరా పూర్తయింది. అధికారులు నిల్వలను ముందుగానే ఏర్పాటు చేసి పంపిణీ సాఫీగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. డీలర్లు చెబుతున్నదేమంటే.. నెలంతా సమయం ఉంది.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని స్పష్టం చేస్తున్నారు.

2వ పేజీలో...


2వ పేజీలో...

సైట్‌లో సమావేశమైన ఇంజనీర్లు

# ఆరోపణల్లో అసలు.. నిజాలేమిటి?

- ఇసుకకు ప్రత్యామ్నాయం రాక్‌డస్ట్
- ఇంజనీరింగ్ రంగంలో ఇది అమోదయోగ్యం
- దీనిలో కలిపిన వాగు ఇసుక వల్లే అనుమానాలు
- వెంగళరావుసాగర్ పునరుద్ధరణలో అపశ్రుతులు
- ఆయకట్టు రైతుల ఫిర్యాదులపై విచారణ జరిగేనా
- పునాది తవ్విచూపాలని మత్స్యకారసంఘ డిమాండ్
- నాణ్యత విషయంలో ధోకాలేదన్న ఇంజనీర్లు

అశ్వారావుపేట/చంద్రుగొండ/ప్రభాతవార్త

అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మక వెంగళరాయసాగర్ పునరుద్ధరణ పనులపై కమ్ముకున్న అనుమానపు మేఘాల తీవ్రత కుంభవృష్టికి కారణమవుతుందా అనే స్థితికి చేరింది. ఇందులో లోపాలున్నాయంటూ కొందరు ఆయకట్టు రైతులు నేరుగా జిల్లాకలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. మత్స్యకార సొసైటీ సయితం ఇదే బాటలో నడుస్తున్నది. మరో వైపు జాతీయ ఎస్‌టి కమీషన్‌ని రంగంలోకి దింపే ప్రయత్నాలు. రూ.33కోట్ల నిధులతో అలుగు.,బండ్ ఇత్యాది అభివృద్ధి పనులు చకాచకా జరిగిపోతున్నాయి. ఈ కాంక్రీట్ నిర్మాణమంతా నాణ్యతా లోపాలతో సాగుతున్నదంటూ జరుగుతున్న ప్రచారానికి ఇంతవరకూ సాంకేతిక ఆధారాలైతే లేవుగానీ.,అల్లరల్లరవుతున్నది. పత్రికల్లో వార్తలు పుంఖానుపుంఖాలు. ఒకవేళ ఈ


2వ పేజీలో...

# ముగిసిన కగార్

- మావోయిస్టు రహిత భారత్ లక్ష్యం నెరవేరిందా..?
- గడువు ముగిసిన ఇంకా అజ్ఞాతంలోనే మావోయిస్టు అగ్రనేతలు గణపతి బెస్రా నరహరి
- దండకారణ్యంలో అక్కడక్కడ దళాల కదలికలు..?
- వంద మందికిపైగానే ఉన్నట్లు గుర్తింపు...
- దళాల వేటలో వేల సంఖ్యలో బలగాల ఆపరేషన్
- అందరూ లొంగిపోతే మావోయిస్టు రహిత భారత్ పరిపూర్ణం

**చర్ల, మార్చి 31,(ప్రభాతవార్త)**

దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ " కగార్ " చేపట్టింది. 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత భారత్ ను చూస్తారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటించారు. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ తో అడవులను భద్రతా బలగాలు జల్లెడ పట్టాయి. సుమారు 200 వందలకు పైగా జరిగిన ఎన్ కౌంటర్లలో అధికారిక లెక్కల ప్రకారం 490 మంది మావోయిస్టులు చనిపోగా 2000 మందికి పైగా లొంగిపోగా 1800 మంది వివిధ కేడర్లకు చెందిన మావోయిస్టులు అరెస్టు అయ్యారు. భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు చీఫ్ నంబాల కేశవరావు మృతిచెందిన విషయం తెలిసిందే పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న కేశవరావు (బస్వరాజ్) చనిపోవడంతో మావోయిస్టు అంతిమ గడియలు దెగ్గరపడ్డాయి. ఆయనతోపాటు చలపతి వివిక్ గౌతమ్ గాజర్ల రవి కట్టా రామచంద్రా రెడ్డి గణేష్ హిడ్మా వంటి కేంద్ర కమిటీ సభ్యులు చనిపోగా.. కేశవరావు తర్వాత పగ్గాలు చేపట్టిన దేవ్ జీ ( తిపరి తిరుపతి )సోను సతీష్ దామోదర్

## సన్న బియ్యం పంపిణీ.... సర్వం సిద్ధం

### మొదటి పేజీ తరువాయి..

**సన్న బియ్యం.. కానీ సవాళ్లు అనేకం**

గతంలో దొడ్డు బియ్యం ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం సన్న బియ్యం అందించడం వల్ల ప్రజల సంతృప్తి పెరిగింది. అయితే అదే సమయంలో సాంకేతిక సమస్యలు, పంపిణీ ఒత్తిడి డీలర్లకు సవాల్‌గా మారింది. ముఖ్యంగా ఒకేసారి మూడు నెలల బియ్యం ఇవ్వడం వల్ల లాజిస్టిక్స్, రద్దీ, బయోమెట్రిక్ సమస్యలు తలెత్తే అవకాశముందని డీలర్లు అంటున్నారు.

**7.94 లక్షల కార్డుదారులకు లాభం**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 7,94,607 రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరికీ ఈ ప్రత్యేక పంపిణీ వర్తించనుంది. ఖమ్మం జిల్లాలో రేషన్ షాపులు: 748కార్డులు: 4,69,862సభ్యులు: 12,56,490ప్రతినెల బియ్యం: 6 కేజీలు (వ్యక్తికి)అంత్యోదయ కార్డులు: కార్డులు: 27,190 సభ్యులు: 71,905ప్రతి కార్డుకు: 35 కేజీలు చొప్పు మూడు నెలలకు కలిపివ్యక్తికి 18 కేజీలు అంత్యోదయ కార్డుకు: 105 కేజీలు అదేవిధంగాభద్రాద్రి కొత్తగూడెంలో ఆహార భద్రత కార్డులు: 3,03,643సభ్యులు: 8,96,190 అంత్యోదయ కార్డులు: 21,102సభ్యులు: 62,744 కుగాను మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నారు. ప్రజలు ఎండల్లో రోజంతా క్యూల్లో నిలబడాల్సిన పరిస్థితి లేకుండా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు నిజంగా ఉపశమనం కలిగించనుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, కూలీలకు ఇది పెద్ద సౌలభ్యంగా మారింది."రోజూ పని చేసుకునే వాళ్లం.. ఒకేసారి బియ్యం ఇస్తే మాకు చాలా ఉపయోగం" అని కార్డుదారులు చెబుతున్నారు.

జిల్లా పౌరస రఫరాల అధికారి చందన్ కుమార్ మాట్లా డుతూ.. "ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని చౌక దుకాణాలకు సన్న బియ్యం ఏర్పాట్లు పూర్తి చేశాం అని అన్నారు. అంతే కాకుండా గతంలో లాగా కాకుండా నెలాఖరు వరకు పంపిణీ జరుగుతుంది. కార్డుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని తెలిపారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా మూడు నెలల బియ్యం అందించడం ప్రభుత్వం తీసుకున్న ప్రజాహిత నిర్ణయం అని కొనియాడారు.. అయితే పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికారులు, డీలర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

## ఆరోపణల్లో అసలు నిజాలేమిటి?

### మొదటి పేజీ తరువాయి..

ఆరోపణల్లో నిజాలు లేకపోతే.,కోట్లు పెట్టుబడి పెట్టే కాంట్రాక్టర్లు అవస్థలు పడతారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు మంజూరుకాక పెండింగ్‌లో పడితే నష్టపోతారు. మనం వారివైపునుంచి కూడా పెద్దమనసుతో ఆలోచించాల్సి ఉంటుంది. ఐతే ఇంత గందరగోళం జరుగుతున్నా సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లు మౌనంగా ఉండిపోవడంతో సమస్య మరింత జఠిలమవుతున్నది. పత్రికల్లోని వార్తలు..ఆయకట్టు రైతుల ఆరోపణలు.,అసలు వీటిల్లో నిజాలు లేనట్లయితే అదే ఇంజనీర్లు విషయాన్ని ప్రజలకు వివరించి చెప్పాలి. విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి అక్రమాల ఆరోపణలను ఖండించాలి. ఇందులో నిజాలు లేవనీ.,అడుగడుగునా తాము దగ్గరుండి పర్యవేక్షిస్తూ నాణ్యతకి ధోకా లేకుండా ఎగ్జిక్యూట్ చేశామని ఇరిగేషన్ స్పష్టం చేయాలి కదా. మరి ఎందుకు ఆవైపు వెళ్ళడంలేదు. వీరి మౌనం అనుమానాలను మరింత పెంచుతున్నది. అంతే కాదు నిజాలని నమ్మే ప్రమాదం ఉంటుంది కదా. పత్రికలు రాస్తాయి. సంబంధిత అధికారులు దీనిపై బాధ్యతాయుతంగా స్పందిస్తే సమస్య ఉండదు కదా. గడచిన వారం రోజులకు పైగా ఈ సంఘర్షణ నియోజకవర్గమంతా పాకి చర్చనీయాంశమవుతున్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఓ క్లారిటీ ఇస్తే పరిస్థితి చక్కబడుతుంది.

**ఫ్లై యాష్ వినియోగం ఆమోదయోగ్యమే**

ఈ వెంగళరావుసాగర్ అలుగు నిర్మాణంలో ప్రధానంగా "ఫ్లైయాష్" ని వినియోగిస్తున్నారు. సామాన్య జనానికి ఇదేదో కానిపనిలా అనిపిస్తుంది కానీ.,ప్రపంచ వ్యాప్తంగా ఈవినియోగం అధికారికంగా ఆమోదించబడిందే. ఆమాటకొస్తే ఇసుకకి బదులుగా పూర్తిగా ఫ్లైయాష్ నే వాడుకోవచ్చని సాంకేతికంగా అనుమతించారు. పెద్దపెద్ద ప్రాజెక్ట్‌ల్లో ఇది విరివిగా వాడుబడుతున్నది. ఐతే ఇక్కడొక సమస్య ఏమంటే.,40శాతం ఇసుకని ఫ్లైయాష్‌తో కలిపి కాంక్రీట్ వేస్తున్నారు. ఇది గోదావరి సరుకు కాదు. సైట్లో కనిపిస్తున్న ఇసుక కుప్పలన్నీ వాగుల్లోంచి తెచ్చినవే. చూస్తేనే దీని నాణ్యత తెలుస్తుంది. మరి దీన్ని ఫ్లైయాష్‌తో కలిపి ఉండిఉండే క్వాలిటీ పోతుంది కదా. అందువల్లే ఆరోపణల్లో నిజాలున్నాయేమోనని అనుమానించడం తప్పుకాదు కదా.

**పునాది తవ్వి‌చూపించాలి : మత్స్యకార చైర్మెన్ పాండ్ల లక్ష్మయ్య**

జలగం వెంగళరావు పాలనాకాలంలో ఈ ప్రాజెక్ట్ కట్టారు. దాదాపు 3వేల ఎకరాలను సస్యశ్యామలం చేసే ఈ పాడికుండ వరదల్లో ధ్వంస మవ డం దుర దృష్టకరం.



రైతుల ఆందోళన మేరకు రూ.33కోట్ల మం జూరుతో పున రుద్ధరణ జరుగు తున్నది. అలుగు నిర్మాణంలో నాణ్యత లేకుంటే భవిష్యత్తులో మళ్ళీ తామంతా ఇబ్బందులు పడాలి. రూ.25కోట్లకు పైగా నిధులను కేవలం ఈ అలుగు నిర్మాణంలోనే ఖర్చు చేస్తున్నారు. దుబ్బ ఇసుక వినియోగంతో ఒక ప్రమాదమైతే., దీని ఏప్రాన్., కటాఫ్‌వాల్.,సైడ్‌వాల్స్ నిర్మాణంపై తమకు అనేక అనుమానాలున్నాయి. ఎస్టిమేషన్‌కి విరుద్ధంగా ఈ పునాది లేదనే ఆరోపణలున్నాయి. అందువల్ల ఓవైపు 110 కెపాసిటీ జెసిబి మిషన్‌తో భూమిని తవ్వి తమకు చూపిస్తే ఎంత మందం వేశారో బెడ్ నాణ్యతేమిటో., దీనికి రెండువైపులా భూమి లోపల ఇప్పటికే పూర్తిచేసిన సైడ్‌వాల్స్ సంగ తేంటో మేము స్వయంగా చూసుకుంటాం. అవసరమైతే థర్డ్‌పార్టీ ఎంక్వయిరీ కూడా వేయాలి. ఇన్నికోట్ల ప్రజాధనం ఏఒక్కరి సొత్తుకాదు. ఇరిగేషన్ ఇంజనీర్లు తమ డిమాండ్‌ని ఆమోదించి తమ నిజాయితీని నిరూపించుకోవాలి.

## ముగిసిన కగార్

### మొదటి పేజీ తరువాయి..

రాజిరెడ్డి మరికొందరు నేతలు లొంగిపోయారు. నాలుగు దశాబ్దాలపాటు దండకారణ్యంలో సామాంతర పాలన నడిపిన మావోయిస్టు ఉద్యమ చరిత్రలో మునుపెన్నడూ చూడని అనిచివేతను చూసిన మావోయిస్టులు ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యమ బాట వీడి జనజీవన స్రవంతిలో కలవడమే ఉత్తమం అనుకొని అగ్రనేరలతోపాటు కేడర్ ఉద్యమ భాట వీడినా మరికొంత మంది అగ్రనేతలు గణపతి బెస్రా నరహరితోపాటు మరికొందరు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. అయితే గడువులోగా వీరందరూ బేషరతుగా లొంగిపోవాలని లేదంటే అంతం తప్పదని ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చట్టసభలో ప్రస్తావించాయి. దండకారణ్యంలో అక్కడక్కడ మావోయిస్టు కదలికలు ఉన్నాయని నిఘా వర్గాల సూచనల మేరకు భద్రతా బలగాలు నిరంతరం సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తుంది. ఆపరేషన్ కగార్ అధికారికంగా నేటితో ముగిసినా బలగాల వేట కొనసాగుతుంది. ఆపరేషన్ కగార్ లక్ష్యం నెరవేరిందా అంటే ఇంకా పూర్తిస్థాయిలో నెరవేరలేదనే చెప్పవచ్చును. దండకారణ్యంలో ఉన్న బలగాలు వివిధ కేడర్లకు చెందిన నాయకులు దళ సభ్యులు మిలీషియా సభ్యులు పూర్తిస్థాయిలో లొంగిపోతే మావోయిస్టు రహిత భారత్ పరిపూర్ణం కానుంది.

## కగార్ చివరిరో భారీగా మావోయిస్టుల లొంగుబాటు

### బీజాపూర్ లో 25 మంది, దంతెవాడలో 5 మంది, సుక్మాలో ఇద్దరు

ఆపరేషన్ కగార్ చివరి రోజైన మంగళవారం చత్తీస్‌గఢ్ లో 32 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బీజాపూర్ జిల్లాలో 25 మంది మావోయిస్టులు 93 ఆయుధాలతో పాటు 7.2 కిలోల బంగారం, రూ,2.90 కోట్ల నగదును ఈ సందర్భంగా పోలీసులకు అప్పగించారు. మరోపక్క సుక్మా జిల్లాలో ఇద్దరు నక్సల్స్ లొంగిపోయారు. బీజాపూర్ ఎస్పీ కిరణ్ చవాన్ మాట్లాడుతూ నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ లో రూ.10 లక్షల నదులతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు ఉన్న భారీ నక్సల్స్ డంపును స్వాధీనం చేసుకోవడం ద్వారా భద్రతా బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయి అన్నారు. బస్తర్ ఐజి సుందర్ రాజ్ ఈ సందర్భంగా బీజాపూర్ ఎస్పీ జితేందర్ కుమార్ యాదవ్ ను అభినందించారు. అదే విధంగా దంతెవాడ జిల్లాలో ఐజి పి.సుందర్ రాజ్ సిఆర్ పిఎఫ్ డిఐజి రాకేష్ దంతెవాడ కలెక్టర్ దేవేశ్ కుమార్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో భైరామ్ గఢ్ ఏరియా కమిటి సభ్యులు సోమెన్ కడ్తీ లఖ్మా పోయం జోగి కల్మా ఉన్నారు. ఈ సందర్భంగా ఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ గడిచిన రెండేళ్లలో నాలుగు వేల మంది ఉండగా ఇప్పుడు పదుల సంఖ్యలో కొద్దిమంది మాత్రమే ఉన్నారని వారందరూ ఆయుధాలు వీడి లొంగిపోవాలని విజ్ఞప్తి చేసారు. సమావేశంలో ఎస్పీ గౌరవ్ రాయ్ ఉన్నారు.

## జిల్లాలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి..

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మార్చి 31 ప్రభాతవార్త**

యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలుకొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని, అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్‌లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్‌కు రూ. 2369 ధరలు నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, అవసరమైన ఏర్పాట్లపై చెక్‌లిస్ట్ జారీ చేసి, దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్‌పోస్టుల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌లు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచి, ఆన్‌లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు సిద్ధంగా ఉంచాలని, బ్యానర్ల ద్వారా మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలు, అధికారుల సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సన్న వడ్లు, దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే ప్రక్రియ పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ సమయంలో రైతు తప్పనిసరిగా హాజరుగా ఉండాలని తెలిపారు. తూకపు పరికరాలను తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు,పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ , వ్యవసాయ అధికారి బాబురావు, తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన చికెన్ ధరలు

### తక్కువ మార్జిన్‌తో ఇబ్బంది పడుతున్న చికెన్ షాప్ యజమానులు బందుకు పిలుపు

**ఖమ్మం అర్బన్, ప్రభాతవార్త,మార్చి 31:**

పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి . అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యాపారులు . సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు , పనిచేసే వర్కర్లకు జీతాలు , కరెంట్ బిల్లు కట్టుకోవాలి . ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు రి.నెం. 57/2004 ) అధ్యక్షులు పౌర సత్యనారాయణ అన్నారు . తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నాము కావున చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో కోరారు . పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బందు కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం , మయూరి శ్రీను , భవాని రాము, తదితరులు పాల్గొన్నారు .

### ఏప్రియల్ 2 న ప్రభుత్వం నిర్వహించే ప్రజా పాలన సభలు రైతు సమస్యలు పరిష్కార వేదికగా నిర్వహించాలి

**జిల్లాలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రజా పాలన సభల్లో ప్రారంభించాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

వైరా టౌన్ మార్చి31 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం ఏప్రియల్ 2 న నిర్వహించే ప్రజా పాలన సభలు రైతు సమస్యలు పరిష్కార వేదికగా నిర్వహించాలని, ప్రజా పాలన సభల్లో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ, మండల కమిటీ సంయుక్త సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో రైతులు మొక్కజొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక పోవడం మరోవైపు వాతావరణ మార్పులు అకల వర్షాలు హెచ్చరికలు మధ్య తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. రైతులు విక్రయం కు సిద్ధం గా ఉంచిన మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కోసం కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని లేకపోతే అకల వర్షాలు హెచ్చరికలు నేపధ్యంలో అతి తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు రైతులు విక్రయం చేసే పరిస్థితి నెలకొంది అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగం కు నిధులు కేటాయింపులు తక్కువ చేయడం వల్ల రైతులపై ఎరువులు భారం పెరిగే అవకాశం ఉంది అని అన్నారు, సోమవరం రెవెన్యూ లో నిషేధిత జాబితాలో ఉంచిన సాగు భూములను ఆ జాబితాలో నుంచి తొలిగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తూము సుధాకర్, హరి వెంకటేశ్వరరావు కామినేని రవి, వెంపటి రాజా, శీలం వెంకటరెడ్డి, గాలి అరుణ, చింతనిప్పు చంద్రరావు, నల్లమల కోటేశ్వరరావు, ఎస్ కె మజీద్ బి, ఎస్ కె రహీనా, యనమద్ది రామకృష్ణ, నర్వనేని సత్యం, దొంతి బోయిన అచ్చారావు, వడ్లమూడి మధు, గుమ్మా మురళి, చిత్తారు మురళి తదితరులు పాల్గొన్నారు.

### కామేపల్లి నూతన వైద్యాధికారిగా డాక్టర్ హారిక

కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యాధికారిగా డాక్టర్ కొండూరి హారిక నియమితులయ్యారు .దీంతో మంగళవారం వైద్యశాలలో ఆమె బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ మూడే ళ్ల పాటు సమర్థవంతంగా విధులు నిర్వ హించి అందరికీ ఆరోగ్యాన్ని అందించి ఆదర్శంగా నిలిచిన డాక్టర్ నెల్లూరి చంద న, డాక్టర్ గుంపుల శిరీష లకు ఉన్నత వైద్యంలో సీటు రావడంతో బదిలీపై వెళ్ల డం జరిగింది.డాక్టర్ నెల్లూరి చందన స్థానంలో వైద్యురాలుగా తిరుమలాయపా లెం పి హెచ్ సి లో పనిచేస్తున్న డాక్టర్ హారిక ను జిల్లా వైద్యాధికారి రామారావు నియమించడంతో ఆమె విధుల్లో చేరి బాధ్యతలను స్వీకరించారు.రోగులకు, మండల ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించడం జరుగుతుంద ని ఈ సందర్భంగా నూతన డాక్టర్ హారిక స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. నూతన డాక్టర్ కు హెచ్ ఇ వో కే.వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ పుష్పలత, వైద్య సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బదిలీపై వెళ్తున్న డాక్టర్ చందన, డాక్టర్ శిరీష కు వైద్య సిబ్బంది ఘనంగా వీడ్కో లు పలికారు.వారి సేవలను ప్రశంసించా రు.కాగా కామేపల్లి పీహెచ్సీకి మరో అదన పు డాక్టర్ నియమితులు కావలసి ఉన్న ది.అనతి కాలంలోనే అదనపు డాక్టర్ కూడా నియమితులు కానున్నట్లు సమా చారం.

## జాస్తిపల్లి నుండి ముచ్చర్ల బస్టాండ్ వరకు సైడ్ డ్రైనేజీలు నిర్మించాలి

**సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్**

కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామం నుండి ముచ్చర్ల బస్టాండ్ సెంటర్ వరకు సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేయాలని సిపి ఎం,కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో నాయ కులు ఎంపీడీవో జి.రవీందర్, స్థానిక సర్పంచ్ జె.లూసీ కి మంగళవారం విన్నవించారు.ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను మాట్లాడుతూ ముచ్చర్ల గ్రామం ఏర్పడి సుమారు 200 సంవత్సరాలు అవుతున్న ముచ్చర్ల గ్రా మంలో సైడ్ కాలువలు ఏర్పాటు చేయ టం లేదని ఇప్పటికీ నీళ్ల రోడ్ల మీద ప్రవహించటం మూలంగా ప్రజలు నానా అవస్థలు గురవుతున్నారని రోగాల బారి న పడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సైడ్ కాలువలు నిర్మాణం కు నిధులు కేటాయించే విధం గా గ్రామ పంచాయతీకి ఉత్తర్వులు జారీ చేయాలని,సర్పంచ్ స్పందించి గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా అభివృద్ధి బాటలోనిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కనికరపు వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వరి కోళ్ళ సైదు లు,ఘనపరపు లక్ష్మీ నారాయణ తదిత రులు పాల్గొన్నారు.

## భూక్య వీరన్న కు పండితాపురం పశువుల సంత అప్పగింత

**కొమ్మినేపల్లి పంచాయతీ కార్యదర్శి జి. శంకర్**

కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచా యతీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత హక్కులను భూక్య వీరన్న కు అప్పగించడం జరిగిం దని పంచాయతీ కార్యదర్శి జి.శంకర్ మంగళవారం తెలిపారు.నాలుగోసారి నిర్వహించిన వేలంలో పండితాపురం కు చెందిన భూక్య వీరన్న 2 కోట్ల 9 లక్షలకు పాట పాడారు.హెచ్చు పాటదారుడైన వీరన్న కు పంచాయతీ పాలకవర్గం ఆమోదం, అధికారుల నిర్ణయం మేరకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు సంత హక్కులను అప్పగించడం జరిగిందని కార్యదర్శి శంకర్ తెలిపారు.

## భట్టి కుమారుడి వివాహ విందుకు పాత్రికేయులకు ఆహ్వానం

**ఆహ్వాన పత్రికను అందించిన డి సి సి మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**

కారేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య సాక్షి దంపతుల వివాహ అనంతర వేడుకలు ఏప్రిల్ 5 ఆదివారం ఖమ్మం నగర సమీపంలో గల ఎస్సార్ గార్డెన్ దగ్గర లో గల ఖాళీ స్థలం లో ఏర్పాటు చేశారు. దీనికి గాను సింగరేణి మండల పాత్రికేయమిత్రులను, ప్రజా ప్రతినిధులను, మండల నాయకులను, కాంగ్రెస్ పార్టీ అభిమానులను ఆహ్వానిస్తు, భట్టి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆహ్వాన పత్రికను అందజేసి, అందరూ విచ్చేసి వధూవరులను ఆశీర్వదించవలసిందిగా కోరారు .ఈ కార్యక్రమం లో పరస ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు అడ్డగోడ ఐలయ్య, మండల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల సర్పంచ్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి

పెనుబల్లి, మార్చి 31, ప్రభాతవార్త



పెనుబల్లి గ్రామంలో విషాదం నెలకొంది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు రేగళ్ల శ్రీరామ్ (21) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వివరాలకు వెళితే... పెనుబల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ అనే యువకుడు శుక్రవారం శ్రీరామనవమి పండుగ రోజున బైక్ పై వెళుతుండగా పెనుబల్లి గ్రామంలో బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు. గమనించిన స్థానికులు 108 లో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కొన్ని నెలల క్రితం మృతుడి తండ్రి రేగళ్ల నరసింహారావు అనారోగ్యంతో మృతి చెందాడు. భర్త చనిపోయిన బాధ మరవక ముందే కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతుడి తల్లి, ఆ కుటుంబం దుఃఖసాగరంలో మునిగిపోయారు.

## ఆర్టిజన్స్ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు అధ్యక్షులు ముడిక శ్రీనివాస్

కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 8న విద్యుత్ సంస్థలలో జరిగే ఆర్టిజన్స్ కార్మి కుల సమ్మెకు టీఎస్ పిఈయూ 1535 సంపూర్ణ మద్దతు తెలియజేసింది.వారి న్యాయమైన కన్వర్షన్ డిమాండ్ ను నెర వేర్చాలని,చదువుకు తగ్గ హోదా కల్పించి ప్రమోషన్,ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని కోరారు. గతంలో కూడా 1535 యూనియన్ అనేక సార్లు సీఎండీ ల దృష్టికి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ను సంప్రదించం దం జరిగిందని దశలవారీగా శాంతియు తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమం కు ప్రభుత్వం,మేనేజ్మెంట్ స్పందించి సమ స్య పరిష్కారం చేయాలని తెలంగాణా స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ సెంట్రల్ అధ్యక్షులు ఎంఏ వజీర్ కోరారు. వారి సూచనల మేరకు ఎన్పీడీసీఎల్ 1535 అధ్యక్షులు ముడిక శ్రీనివాస్ మద్ద తును మంగళవారం ప్రకటించారు.

## పాటిమీదగుంపు లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కారేపల్లి: మార్చి 31 ప్రభాతవార్త

సింగరేణి మండలం పాటిమీద గుంపు గ్రామపంచాయతీలో మంగళవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ గుగులోతు సుజాత ప్రారంభించారు ఎన్ఆర్ఈజీఎస్ లో మంజూరైన రూ 3 లక్షలతో బచ్చలి బుజ్జమ్మ ఇంటి నుండి భాస్కర్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులను చేపట్టినట్లు సర్పంచ్ సుజాత సంతోష్ తెలిపారు. గ్రామపంచాయతీలో ప్రాధాన్యత క్రమంలో పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సహకారాలతో చేయనున్నట్లు ఆమె తెలిపారు ఉప సర్పంచ్ మంజుల, వార్డ్ సభ్యులు విజయ, ఈసం రమేష్, నాయకులు బాలకృష్ణ, సంతోష్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన "కగార్"

**– మావోయిస్టు రహిత భారత్ లక్షం నెరవేరిందా..?**
**– గడువు ముగిసిన ఇంకా అజ్ఞాతంలోనే మావోయిస్టు అగ్రనేతలు**
**– గణపతి బెస్రా నరహరిదండకారణ్యంలో అక్కడక్కడ దళాల కదలికలు..?**
**– వంద మందికిపైగానే ఉన్నట్లు గుర్తింపు...**
**– దళాల వేటలో వేల సంఖ్యలో బలగాల ఆపరేషన్**
**– అందరూ లొంగిపోతే మావోయిస్టు రహిత భారత్ పరిపూర్ణం**

**చర్ల, మార్చి 31,(ప్రభాతవార్త):**

దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ " కగార్ " చేపట్టింది. 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత భారత్ ను చూస్తారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటించారు. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ తో అడవులను భద్రతా బలగాలు జల్లెడ పట్టాయి. సుమారు 200 వందలకు పైగా జరిగిన ఎన్ కౌంటర్లలో అధికారిక లెక్కల ప్రకారం 490 మంది మావోయిస్టులు చనిపోగా 2000 మందికి పైగా లొంగిపోగా 1800 మంది వివిధ కేడర్లకు చెందిన మావోయిస్టులు అరెస్టు అయ్యారు. భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు చీఫ్ నంబాల కేశవరావు మృతిచెందిన విషయం తెలిసిందే పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న కేశవరావు ( బస్వరాజ్ ) చనిపోవడంతో మావోయిస్టు అంతిమ గడియలు దెగ్గరపడ్డాయి. ఆయనతోపాటు చలపతి వివిక్ గౌతమ్ గాజర్ల రవి కట్టా రామచంద్రా రెడ్డి గణేష్ హిడ్మా వంటి కేంద్ర కమిటీ సభ్యులు చనిపోగా.. కేశవరావు తర్వాత పగ్గాలు చేపట్టిన దేవ్ జీ ( తిపరి తిరుపతి )సోను సతీష్ దామోదర్ రాజిరెడ్డి మరికొందరు నేతలు లొంగిపోయారు. నాలుగు దశాబ్దాలపాటు దండకారణ్యంలో సామాంతర పాలన నడిపిన మావోయిస్టు ఉద్యమ చరిత్రలో మునుపెన్నడూ చూడని అనిచివేతను చూసిన మావోయిస్టులు ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యమ బాట వీడి జనజీవన స్రవంతిలో కలవడమే ఉత్తమం అనుకొని అగ్రనేరలతోపాటు కేడర్ ఉద్యమ భాట వీడినా మరికొంత మంది అగ్రనేతలు గణపతి బెస్రా నరహరితోపాటు మరికొందరు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. అయితే గడువులోగా వీరందరూ బేషరతుగా లొంగిపోవాలని లేదంటే అంతం తప్పదని ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చట్టసభలో ప్రస్తావించాయి. దండకారణ్యంలో అక్కడక్కడ మావోయిస్టు కదలికలు ఉన్నాయని నిఘా వర్గాల సూచనల మేరకు భద్రతా బలగాలు నిరంతరం సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తుంది. ఆపరేషన్ కగార్ అధికారికంగా నేటితో ముగిసినా బలగాల వేట కొనసాగుతుంది. ఆపరేషన్ కగార్ లక్షం నెరవేరిందా అంటే ఇంకా పూర్తిస్థాయిలో నెరవేరలేదనే చెప్పవచ్చును. దండకారణ్యంలో ఉన్న బలగాలు వివిధ కేడర్లకు చెందిన నాయకులు దళ సభ్యులు మిలీషియా సభ్యులు పూర్తిస్థాయిలో లొంగిపోతే మావోయిస్టు రహిత భారత్ పరిపూర్ణం కానుంది.




## డిగ్రీ కళాశాలలో విషయ నిపుణుల అతిథి ఉపన్యాసం


**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయంప్రతిపత్తి



) లోని జంతుశాస్త్రం విభాగం ఆధ్వర్యం లో విద్యార్థులకు ఉన్నత విద్యా విషయాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అతిథి ఉపన్యాసం (విస్తరణ ఉపన్యాసాలు) ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల జంతుశాస్త్ర ఇతరగతి గదిలో ఈ ప్రత్యేక ముఖ్యఅతిథిగా జంతుశాస్త్ర అధ్యాపకురాలు .టీజీడబ్ల్యూఆర్డీసీ ధమ్మపేట్ కె. సింధు శ్రీ పాల్గొని జంతుప్రదర్శనశాల భౌగోళిక శాస్త్రం అనే విషయంపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. బొటాని విభాగమును నెలకొండపల్లిలో పనిచేయుచున్న డాక్టర్ శ్యాంప్రసాద్ విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగాలకు సంబంధించిన వివిధ అంశాల గురించి కెరీర్ గైడెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి డాక్టర్ ఏ శీను, కనకయ్య, నాగ సమీరా, ఊర్వశి, శరీర గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ రాగసుమ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కగార్ చివరిరో భారీగా మావోయిస్టుల లొంగుబాటు

**– బీజాపూర్ లో 25 మంది, దంతెవాడలో 5 మంది, సుక్మాలో ఇద్దరు**



**చర్ల, మార్చి 31, ( ప్రభాతవార్త ):** ఆపరేషన్ కగార్ చివరి రోజైన మంగళవారం చత్తీస్‌గఢ్ లో 32 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బీజాపూర్ జిల్లాలో 25 మంది మావోయిస్టులు 93 ఆయుధాలతో పాటు 7.2 కిలోల బంగారం, రూ, 2.90 కోట్ల నగదును ఈ సందర్భంగా పోలీసులకు అప్పగించారు. మరోపక్క సుక్మా జిల్లాలో ఇద్దరు నక్సల్స్ లొంగి పోయారు. బీజాపూర్ ఎస్పీ కిరణ్ చవాన్ మాట్లాడుతూ నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ లో రూ.10 లక్షల నదులతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు ఉన్న భారీ నక్సల్స్ డంపును స్వాధీనం చేసుకోవడం ద్వారా భద్రతా బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయి అన్నారు. బస్తర్ ఐజి సుందర్ రాజ్ ఈ సందర్భంగా బీజాపూర్ ఎస్పీ జితేందర్ కుమార్ యాదవ్ ను అభినందించారు. అదే విధంగా దంతెవాడ జిల్లాలో ఐజి పి. సుందర్ రాజ్ సిఆర్ పిఎఫ్ డిఐజి రాకేష్ దంతెవాడ కలెక్టర్ దేవేశ్ కుమార్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో భైరామ్ గఢ్ ఏరియా కమిటి సభ్యులు సోమెన్ కడ్తీ లఖ్మా పోయం జోగి కల్మా ఉన్నారు. ఈ సందర్భంగా ఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ గడిచిన రెండేళ్లలో నాలుగు వేల మంది ఉండగా ఇప్పుడు పదుల సంఖ్యలో కొద్దిమంది మాత్రమే ఉన్నారని వారందరూ ఆయుధాలు వీడి లొంగిపోవాలని విజ్ఞప్తి చేసారు. సమావేశంలో ఎస్పీ గౌరవ్ రాయ్ ఉన్నారు.

## భవిత కేంద్రాల నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేయాలి

**– జిల్లా విద్యా శాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** భవిత కేంద్ర నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ సమ్మిళిత కోఆర్డినేటర్ ఎస్ కే సైదులు అన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని బూర్గంపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రాన్ని, మొరంపల్లి బంజర ప్రాథమిక పాఠశాల, గౌతపురం నందు ప్రాథమిక పాఠశాల నిర్మాణం లో ఉన్న దివ్యంగ పిల్లల టాయిలెట్స్ లను జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ శేఖర్, మండల విద్యాశాఖ అధికారి ఎదుసింహారాజులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ పనులు చాలా నిదానంగా నడుస్తున్నాయని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి భవిత కేంద్రాలను, సి డబ్ల్యూ ఎస్ ఎన్ టాయిలెట్లను దివ్యాంగ పిల్లలకు వినియోగం లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎఫ్. ఎల్. ఎస్ సర్వేను, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉషారాణి , స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో రామయ్యకు కుంజల సేవ



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామివారికి కుంజల సేవా కార్యక్రమం జరిగింది అలాగే నిత్య హోమము పూర్ణాహుతి బలిహరణ కార్యక్రమాలు యధావిధిగా జరిగాయి సాయంత్రం తిరువీధి సేవా కార్యక్రమం జరిగింది భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది కుంజల సేవా కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి సంకల్పం తదుపరి శ్రీరామ అష్టోత్తరం చతుర్వేదాల విన్నపం రామాయణ పారాయణం నివేదన చేయటం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ అధికారులు వాసు అర్చకులు వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం లోని పర్ణశాల గ్రామ పంచాయితీ నర్సరీ చిన్న బండిపు గ్రామ పంచాయతీ నర్సరీ లను అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రమణారావు జిల్లా ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రాజు మంగళవారం సందర్శించి పరిశీలించారు అనంతరం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రభుత్వం ప్రజపాలన కార్యక్రమం లో భాగంగా ఏప్రిల్ రెండవ తేదీన నిర్వహించవలసిన గ్రామ సభ వివరములను ఉపాధి హామీ పనులపై సమీక్షి ంచారు పంచాయతీ కార్యదర్శి లు ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రగతి నివేదికలపై సమీక్ష జరిగింది.



ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వివేక్ రామ్ ఎంపీవో వీరారెడ్డి మండలం లోని టెక్నికల్ అసిస్టెంట్ లు , పంచాయతీ కార్యదర్సులు ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తురాలకు ప్రతినెల రెండు వేలు ఆర్థిక సహాయం

**– చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగస్వామి వెల్లడి**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**దుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామపంచాయతీ లింగాపురానికి చెందిన మడకం లక్ష్మి ్మ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది డయాలసిస్ చేసుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న వారి కుటుంబానికి ప్రతి నెల డయాలసిస్ చేసుకోవడానికి రెండు వేలరూపాయలు అందించనున్నట్లు నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి తెలిపారు చిన్న అరుణాచల క్షేత్ర ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాన్ని ఆలయ సిబ్బంది పరామర్శించి రెండువేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందించారు ఈ సహాయాన్ని ట్రస్ట్ సభ్యులు శ్రీ మోహనా చారి ఆలయ నిర్వహణ సభ్యుడు మహేష్ కిడ్నీ వ్యాధిగ్రస్తురాలకు అందించారు ఎటువంటి ఆరోగ్య సమస్య తలెత్తిన చిన్న అరుణాచల క్షేత్రాన్ని సంప్రదించాలని ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ చిరు ఆర్థిక సాయం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా శాంతి నగర్ గ్రామంలోని అతి నిరుపేద కుటుంబానికి చెందిన అంబటి శేఖర్ సంధ్య దంపతుల కూతురు అంబటి శ్వేత అనే అమ్మాయి ఇంట్లో ఘర్షణల కారణంగా యాసిడ్ తాగింది దాని వల్ల కడుపు లోపల ప్రేగులు మాడిపోయాయి శస్త్ర చికిత్సకు 8 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అని సంబంధిత వైద్యులు ఆ కుటుంబానికి తెలిపారు సాయం కోసం ఆ కుటుంబం బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులను చరవాణి ద్వారా ఆశ్రయించారు పూర్తి వాస్తవాలు అడిగి తెలుసుకున్న దుమ్ముగూడెం మండలానికి చెందిన బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ సభ్యులందరి తరపున వైద్య ఖర్చుల నిమిత్తం ఫోన్ పే ద్వారా రూ. 2000 చిరు సాయం అందించి బాధితకుటుంబానికి అండగా నిలిచారు.

# వసతి గృహాల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

- పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి
- బాలికల ఆరోగ్యం, విద్యా నాణ్యతపై శ్రద్ధ చూపాలి
- కస్తూరిబా, ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా

సందర్శించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 31:**





మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, పడమట నర్సాపురం గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల విద్యా స్థాయి, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతులు, పరిపాలనా వ్యవస్థలపై ఆరా తీశారు. ముందుగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలను సందర్శించారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న టిఫిన్, భోజన నాణ్యతపై ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందుతుందా, లేదా అనే విషయంపై విచారించారు. విద్యార్థినులతో ఇంగ్లీష్ పాఠ్య పుస్తకాన్ని చదివించి పఠన సామర్థ్యాన్ని పరీక్షి ంచారు. డైనింగ్ హాల్, కిచెన్ గదులను పరిశీలించి, పిల్లలకు వడ్డించేందుకు సిద్ధం చేసిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. బీట్‌రూట్ వంటి కూరగాయలు అందించకపోవడంపై సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థినులకు తప్పనిసరిగా నాణ్యమైన, తాజా కూరగాయలతో ఆహారం అందించాలని ఆదేశించారు. అంతేగాక విద్యార్థినులు చేతులు శుభ్రపరచుకునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడంపై వివరణ కోరారు. పాఠశాలలో గ్యాస్ సదుపాయం, సిలిండర్ల లభ్యత, వంట సిబ్బంది సంఖ్య, నెలవారీ వ్యయాలపై వివరాలు తెలుసుకున్నారు. పనిచేయకుండా ఉన్న ఆర్‌ఓ ప్లాంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్కువ వ్యయంతో మరమ్మతులు చేయవచ్చని ఉన్నప్పటికీ బయట నుంచి నీటి సరఫరా కొనసాగించడం ఎందుకని ప్రశ్నించారు. అనవసర ఖర్చులను తగ్గించి నిర్వహణ నిధులను విద్యార్థుల సౌకర్యాల కోసం వినియోగించాలని సూచిస్తూ, ఒక వారం రోజుల్లో ఆర్‌ఓ ప్లాంట్‌ను మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో సరుకుల సరఫరా విధానం, ఏఎన్ఎం అందుబాటు, రాత్రి డ్యూటీ సిబ్బంది వివరాలు, డ్యూటీ షెడ్యూల్, విద్యార్థుల టైమ్ టేబుల్‌ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాఠశాలలో 166 మంది విద్యార్థులు, జూనియర్ కళాశాలలో 92 మంది విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. అనంతరం పడమట నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి ఏడవ తరగతి విద్యార్థినులతో మాట్లాడారు. వసతి గృహంలో బాలికలకు అందుతున్న సదుపాయాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. పాఠశాలలో మొత్తం 450 మంది విద్యార్థినులు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు సుభద్ర తెలిపారు. భోజనశాల, కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను పరీక్షి ంచారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించిన సమయంలో దుర్వాసన రావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిన కూరగాయలను వెంటనే తొలగించాలని ఆదేశిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వంటకు నాణ్యమైన, తాజా కూరగాయలనే వినియోగించాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న బియ్యం తదితర సరుకులను పరిశీలించి వాటి నాణ్యతపై విచారణ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు యూనిఫాంలు, నైట్ డ్రెస్సులు, స్పోర్ట్స్ డ్రెస్సులు సమయానికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. యంత్రాలను అలంకారం కోసం ఉంచారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేదా అవసరం లేకపోతే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. పాఠశాలల్లో శుభ్రమైన తాగునీరు, పరిశుభ్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. పనిచేయని ఆర్‌ఓ ప్లాంట్లు, బయోమెట్రిక్ యంత్రాలు అలంకారం కోసం కాదు, వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. అనవసర ఖర్చులను తగ్గించి విద్యార్థినుల సౌకర్యాల అభివృద్ధికి నిధులు వినియోగించాలని, బాలికల ఆరోగ్యం, విద్యా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీవో తులసీరామ్ పలు శాఖల అధికారులు ఉన్నారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



మండల పరిధిలోనిలక్ష్మీనగరం గ్రామంలో వెలసియున్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు భైరవబొట్ల సుబ్రహ్మణ్య గణేష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ దాసాంజనేయ స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవ అనంతరం పంచామృతాలతో (పాలు, పెరుగు, తేన, నేయి, పంచదార) 11 లీటర్ల చెరుకు రసం తో స్వామివారికి అభిషేకములు అనంతరం విశేష అలంకరణ 108 తమలపాకులతోటి విశేష పూజ నీరాజనం మహా మంత్రపుష్ప కార్యక్రమాలు అ 21 పర్యాయాలు హనుమాన్ చాలీసా శ్రీరామ రక్షా స్తోత్రం శ్రీరామ తారకమంత్ర పఠనం ఎంతో వైభవంగా జరిగింది అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు కార్యక్రమంలో సిరపు అప్పల రెడ్డిగారు టిటిడి హిందూధర్మా ప్రచార పరిషత్ ధర్మాచార్య పిలక నాగేంద్ర రెడ్డి నటరాజస్వామి వాకచర్ల లక్షి మ్రధనలక్షి మ్ర ముత్యాలమ్మ పద్మావతి తదితరులు పాల్గొన్నారు అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి.

## సి సి రోడ్డు నిర్మాణపనులు ప్రారంభించిన సర్పంచ్ వాగే ఖాదర్ బాబు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీలో 2026 27 ఆర్థిక సంవత్సరానికి గాను 18 లక్షల రూపాయల విలువతో చేపట్టే రెండు సిసి రోడ్డు నిర్మాణ పనులకు గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు మంగళవారం ప్రారంభించారు పది లక్షల రూపాయల అంచనాతో సీతానగరం తెల్లం వారి గుంపు లో 8 లక్షల రూపాయల అంచనా వ్యయం తో పెద్ద బండి రేవు మంగళ గూడెం గుంపులో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆగే ఖాదర్ బాబు మాట్లాడుతూ త్రాగునీరు రహదారులు ప్రథమ ప్రాధాన్యతతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు గ్రామపంచాయతీ ప్రజలు గ్రామాలలో సమస్యలు ఏమైనా ఉంటే ఆయా వార్డు సభ్యుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని అలాగే గ్రామపంచాయతీ ప్రజలు గ్రామపంచాయతీ గ్రామ సభలలో పాల్గొని గ్రామాలలో నెలకొన్న సమస్యలను గ్రామపంచాయతీ నిర్వహణకు సంబంధించి విలువైన నిర్మాణాత్మక సూచనలు సలహాలు అందించాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాగే శ్రీధర్ మాజీ సర్పంచ్ కొమరం దామోదర్ రావు వార్డు సభ్యులు సిహెచ్ మిత్ర, సవలం భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్ల నరేష్, బిఆర్ఎస్ నాయకులు గోసంగి కిరణ్ అప్పన సుధాకర్, గ్రామ పెద్దలు తెల్లం. శ్రీనివాసరావు, తుష్టి. కామరాజు తెల్లం సత్తెమ్మ, తెల్లం బుల్లెమ్మ, తుష్టి విజయలక్షి మ్ర, తెల్ల లక్షి మ్ర, చంటి సాయి పండు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభల నిర్వహణ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- పాల్గొన్న కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మార్చి 31 ప్రభాతవార్త:**





రాష్ట్రంలో ప్రజాపాలన ప్రతిబింబించే విధంగా గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ ఒకే విధానంలో ఉండాలని, గ్రామ సభలకు వార్డు సభ్యుల నుండి ఎంపీ, ఎమ్మెల్యేల వరకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశంతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి పథకాల లబ్ధిదారులను గ్రామసభలో మాట్లాడేలా చేయాలని తెలిపారు . జూన్ 2 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, పాలు, రాగి జావా పంపిణీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, సాంస్కృతిక శాఖ కళాకారుల ద్వారా పథకాలపై అవగాహన పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. సీఎస్ కే. రామకృష్ణా రావు మాట్లాడుతూ... మార్చి 6 నుండి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పారిశుద్ధ్య కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని, ప్రతి జిల్లాలో గ్రామసభల నిర్వహణపై నివేదికలు అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. గ్రామసభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, గ్రామ సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను తెలియజేయాలని సూచించారు. మున్సిపాలిటీ వార్డుల్లో కూడా ఇలాంటి సభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రతిపాదించిన పథకాల మార్గదర్శకాలను కూడా ప్రజలకు వివరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి వారి నుంచి అవసరమైన సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. జిల్లా, డివిజన్, మండలం, గ్రామస్థాయి వరకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో చేపట్టిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు సభలను నిర్వహించి ప్రజలకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ముందస్తు షెడ్యూల్ సిద్ధం చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. గ్రామసభల్లో లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించి, జాబితాలను ప్రజలకు చదివి వినిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జేడ్పిసిఈఓ నాగలక్షి మ్ర, సి పి ఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారిబాబురావు, వైద్య శాఖ అధికారులు తుకారాం రాథోడ్, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, డి పి ఓ సుధీర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చే దిశగా అడుగు

- నానమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు


లక్ష్మీ మ్రదేవిపల్లి, మార్చి 31 (ప్రభాతవార్త):



మానవతా దృక్పథంతో వేసవి తాపం నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు నానమ్మ చారిటబుల్ ట్రస్ట్ (గొల్లపూడి వెంకట సుబ్బమ్మ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. నూరవనేని కృష్ణ కిషోర్ మరియు దేవభక్తుని రవీంద్రబాబుల జ్ఞాపకార్థం, లక్ష్మీ మ్రదేవిపల్లి పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు బస్ షెల్టర్ ప్రక్కన ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ చైర్మన్ గొల్లపూడి ప్రకాశరావు, వారి కుమారులు గొల్లపూడి జగదీష్ ఈ




చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు తాగునీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ.. ఎండల తీవ్రత దృష్ట్యా బాటసారుల, సామాన్య ప్రజల దాహార్తిని తీర్చాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి నగర్ సర్పంచ్ లైలా, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ తాటి అనిత, సంజయ్ నగర్ సర్పంచ్ బాలకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్, మరియు పూజెం శ్రీను తదితరులు పాల్గొని ట్రస్ట్ సేవలను కొనియాడారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ త్రివేణి విద్యాసంస్థల అధినేతలు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, నూరవనేని చిన్నబుజ్జి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణ మూర్తి, మరియు హనుమంతరావు, శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## పొంగులేటిపై ఆరోపణలు నిరాధారం

- కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ టౌన్, మార్చి 31(ప్రభాతవార్త):



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఖండించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ, పొంగులేటి శ్రీనన్న నిజాయితీకి నిదర్శనమని, ప్రజాసేవే ధ్యేయంగా అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న మహానేత అని అన్నారు. రెవెన్యూ శాఖలో మంత్రి చేపట్టిన సంస్కరణలు, భూసంబంధిత సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో భూ వివాదాల పరిష్కారం నుంచి భూ రికార్డుల శుద్ధి వరకు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రజాహిత కార్యక్రమాలే కొందరికి అసహనంగా మారి తప్పుడు ఆరోపణలకు దారితీస్తున్నాయని విమర్శించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించడమే ఈ ఆరోపణల అసలు ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని, మంత్రి పొంగులేటి ప్రజల కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ మనుగడ కోసమే హరీష్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి దుష్ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు. అయినప్పటికీ ఈ ఆరోపణలు మంత్రి పొంగులేటి ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఏమాత్రం దెబ్బతీయలేవని కొత్వాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## పంట మార్పిడితోనే అధిక దిగుబడులు

- కె.వి.కె ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

కొత్తగూడెం, మార్చి 31 (ప్రభాతవార్త):

కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెంలో పంట మార్పిడి పై అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ టి భరత్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ మాట్లాడుతూ... పంట మార్పిడి చేయడం ద్వారా నీటి ఆదా చేయడంతో పాటు ఎరువుల మోతాదును తగ్గించడానికి అవకాశం ఉంది కావున రైతు సోదరులు వాన కాలంలో వరి సాగు చేసుకుని యాసంగిలో అపర పంటలైన పెసర మినుము బొబ్బెర ఉలవలు, నూనె గింజ పంటలైన వేరుశనగ ప్రొద్దుటూరు నువ్వులు ఆవాలు వేసుకున్నట్లయితే నీటి ఆదాతో పాటు భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవకాశం ఉంది దాంతోపాటు సమగ్ర వ్యవసాయ




పద్ధతుల్లో ప్రకృతి వ్యవసాయం చేసుకోవడం ద్వారా రైతులు మంచి ఆదాయాన్ని పొందవచ్చు అని చెప్పారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజేశ్వరి, మీనాక్షి ఉద్యాన అధికారి, శాస్త్రవేత్త శివ, ఫిషరీస్ శాస్త్రవేత్త రవీందర్, 35 మంది రైతులు పంట మార్పిడి చేయకపోవడానికి కారణాలను వివరించడం జరిగింది.

## రైస్ మిల్లులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి...

- జిల్లా కలెక్టర్లు కలిసిన రైస్ మిల్లర్లు

**కొత్తగూడెం, మార్చి 31 (ప్రభాతవార్త):** గత పది సంవత్సరాలుగా రైస్ మిల్లులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని రైస్ మిల్లర్లు కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. వర్కింగ్ చార్జెస్ ట్రాన్స్పోర్ట్ చార్జీలు, గోడౌన్ చార్జీలు, డ్రై ఏజ్ చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు వచ్చే రబి ధాన్యం రా రైస్కు నూక శాతం ఎక్కువ ఉండటం వలన పనికిరావని, అందువలన మిల్లింగ్ చేయటానికి తీసుకొనుటలేదని, ఈ ఖరీఫ్ సీజన్ కు ఇచ్చిన ధాన్యం నకు బియ్యం డెలివరీ చేయుటకు 50 శాతం ఎలాట్మెంట్ ఉన్నది మిగిలిన ధాన్యమునకు బియ్యం డెలివరీకి అలాట్మెంట్ లేదు కనుక



మిల్లుల్లో దిగుమతి చేయుటకు ఖాళీ స్థలములు కూడా లేవన్నారు. ఈ ధాన్యము పూర్తిగా ఆరు బయట ఉన్నది బియ్యం డెలివరీ ఎలాట్మెంట్ ఇవ్వాలని, ఈ సమస్యలను సహకరించవలసిందిగా కోరుచున్నామన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించారని త్వరలోనే మీ సమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరి

- జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు

పాల్వంచ టౌన్ , మార్చి 31,(ప్రభాతవార్త):



పాల్వంచ పట్టణంలోని కొమ్ముగూడెం ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, ఏ.నాగరాజా శేఖర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న ఫ్ ఎల్ ఎస్ సర్వే పరీక్షలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన అధికారులు, మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పాఠశాలల్లో నిర్దేశిత మెనూ ప్రకారమే నాణ్యతతో కూడిన భోజనం విద్యార్థులకు అందేలా ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తరగతి గదుల్లో విద్యార్థుల నేర్చుకునే సామర్థ్యాలను పరిశీలించిన అధికారులు, వారి స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎ. నాగరాజ శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్.కె. సైదులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్వే వాలంటీర్లు పాల్గొన్నారు.



## ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి...

- కొనసాగుతున్న నిరసనలు
- ఏప్రిల్ 2న వంటా వార్పు..
- జేఏసీ చైర్మన్ భూక్యా మోతీరాం నాయక్

కొత్తగూడెం టౌన్, మార్చి 31 (ప్రభాతవార్త):

తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఆర్టిజన్, అన్మాండ్, మీటర్ రీడర్ కార్మికులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ జేఏసీ చైర్మన్ భూక్యా మోతీరాం నాయక్, జరుపుల రాజేందర్ నాయక్, జేఏసీ కో కన్వీనర్ కత్తి కోటేష్, జగ్గయ్య, రుక్మయ్య, లచ్చు, అనిల్, రాము, షకీల్, కుమార్ . శివాజీ తదితరులు తెలియజేశారు. నిరసన లో భాగంగా"వంటా వార్పు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జేఏసీ నాయకులు తెలిపారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఇది తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం 02 ఏప్రిల్ గురువారం రోజున భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ ఆఫీస్ వద్ద భారీ స్థాయిలో నిర్వహించబడుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని డివిజన్ లో నుంచి కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై తమ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ పోరాటం కేవలం ఉద్యోగుల కోసమే కాకుండా, విద్యుత్ రంగ భవిష్యత్తు కోసం కూడా ఎంతో కీలకమని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## మండల వాసవి క్లబ్ నూతన కమిటీకి అభినందనలు

- నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

**చంద్రుగొండ (ప్రభాతవార్త):** చంద్రుగొండ మండల వాసవి క్లబ్ నూతన క్లబ్ సభ్యులను మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొని ఇటీవల ఎన్నికైన మండల అధ్యక్షులు కుక్కడపు వివిన్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సంక వివిన్ సునీల్, ట్రెజరర్ కుక్కడపు వివిన్ ప్రసాద్ లను సంఘం నాయకులు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన క్లబ్ సభ్యులు మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం కొత్తగూడెం జిల్లాల వాసవి క్లబ్ గవర్నర్ వివిన్ చారుగుండ్ల శ్రీనివాస్ తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరుపేదలైన ఆర్యవైశ్య కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వాసవి క్లబ్ ద్వారా వారికి



చేయూతనందించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే తమకు సహకరించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు హరిబాబు, దారా రత్నాకర్, మాజీ అధ్యక్షులు పద్మనాభుని కృష్ణారావు, శ్రీ రంగం గోపి, కుక్కడపు వాసు, కంభంపాటి మహేష్, వనమా శ్రీను, కుక్కడపు కిరణ్, చిట్లూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు గేదెల భీమా

### - పశుసంవర్ధక శాఖ కీలక సూచనలు



**ముదిగొండ (ప్రభాతవార్త):** ముదిగొండ మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలను జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి పురందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళా రైతులకు ప్రత్యేకంగా గేదెల భీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మహిళా రైతుకు చెందిన రెండు గేదెలకు భీమా వర్తింపజేయడం ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కలుగుతుందని చెప్పారు.గేదెలకు ట్యాగ్ వేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆయన వివరించారు. ట్యాగ్ ఉన్న పశువులు తప్పిపోయిన సందర్భంలో సులభంగా గుర్తించి తిరిగి పొందవచ్చని, అలాగే రైతులు పెంచే గేదెల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.ప్రతి మండలంలో సొసైటీ ఆధ్వర్యంలో పశు ఔషధ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఆసక్తి గల సొసైటీలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.రైతుల ఆదాయం పెంచేందుకు ఆడ గేదెల సంతతిని అభివృద్ధి చేసే కృత్రిమ గర్భాధారణ సదుపాయం కూడా ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని, రైతులు దీన్ని వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా పశు వైద్యశాలల్లో 75 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.గేదెలకు సోకే గాలికుంటి వ్యాధి కారణంగా రైతులు నష్టపోతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని ఆయన సూచించారు.వేసవి కాలంలో ఎండల తీవ్రత పెరిగినందున పశువులను మేతకు వదిలే ముందు తాగునీరు సమృద్ధిగా అందించడంతో పాటు ఉదయం వేళల్లోనే మేతకు పంపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.




## సింగరేణిలో నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయవద్దు

### - మణుగూరు డీజీఎం (పర్సనల్)కు అఖిలపక్ష కార్మిక సంఘాల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 31:



అన్ని రకాల కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణిలో అమలు చేయవద్దు అని మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు వత్సవాయి కృష్ణంరాజు ,సిర్వేరు గట్టయ్య, ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా,హెచ్ఎంఎస్ నాయకురాలు కొడిపల్లి శ్రీలత, సిఐటియు నాయకులు మొహమ్మద్ ముజఫర్ ,టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి వెంకట్, బంగారి పవన్ కుమార్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటింటికి సిపిఐ

### - ఏప్రిల్ 10 వరకు ఇంటింటికీ సిపిఐ కార్యక్రమం



**బోనకల్, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి ఇంటింటి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్లలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుంచి పది రోజుల పాటు మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డుల సమస్యలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. సమస్యల పరిష్కార దిశగా కార్యాచరణ రూపొందించడం, పార్టీ సంస్థాగత నిర్మాణం, సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల, ఇళ్ల స్థలాలు, మహిళలకు రూ.2500, ఆటో కార్మికులకు చేయూతనివ్వాలని, జర్నలిస్టులకు, ఉద్యమకారులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఎల్1, ఎల్2, ఎల్3 లిస్టులో ఉన్న అర్హులకు బేస్మెంట్ కట్టారని, కొంత పనులు జరిగాయని ఎంపిక చేయకపోవడంతో నిరుపేదలు ఆవేదన గురవుతున్నారని, రెండవ లిస్టులో అటువంటి అవకాశం కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలో ఆర్వోబి బ్రిడ్జి కింద ఉన్న చిరువ్యాపారుల బడ్డీలను తొలగించడంతో అనేకమంది ఎటువంటి ఆదాయం లేక కుటుంబాన్ని భారంగా వెల్లదిస్తున్నారన్నారు. ఆర్అండ్ బి పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాల వద్ద కాంప్లెక్సును నిర్మించి చిరువ్యాపారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ఏప్రిల్ ఒకటిన గోవిందాపురం(ఎల్) గ్రామంలో ప్రారంభించి 10 వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 గోవిందాపురం (ఎల్) తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ లు ప్రారంభిస్తారని, అదే రోజు లక్ష్మీ పురం గ్రామంలో ఇంటింటికి సిపిఐ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని సిపిఐ ఇంటింటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, శాఖ కార్యదర్శి బొద్దుపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు

### - డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి

### - విద్యార్థుల చదువుపై సంతృప్తి

### - గ్రంథాలయ అభివృద్ధికి సహకారం, హామీ



కొత్తగూడెం, మార్చి 3 ప్రభాతవార్త:

గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని మంగళవారం గ్రంథాల చైర్మన్ ఆహ్వానం మేరకు గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబుతో ఆమె జిల్లాలోని గ్రంథాలయాల పనితీరుపై ముచ్చటించారు అనంతరం గ్రంథాలయంలోని సదుపాయాలను పరిశీలించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు గ్రంథాలయంలో క్రమశిక్షణతో చదువుకుంటున్న తీరు చూసి ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను సందర్శించి, గ్రంథాలయ అభివృద్ధి ద్వారా పలువురు ఉద్యోగాలు సాధించిన విషయాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చదువు ఒక్కటే జీవితాన్ని తీర్చిదిద్దగలరని, విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయగలరు" అని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు.గ్రంథపాలకురాలు జి. మణిమ్మదుల పనితీరును ప్రత్యేకంగా అభినందించిన ఆమె, గ్రంథాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కనకాల నవీన్ కుమార్ , సిరిపురపు జస్వంత్ సాయి విద్యార్థిని విద్యార్థులు పాఠకులు, ఇతరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్, కుల గణన రెమ్యూనరేషన్ వెంటనే చెల్లింపులు చెయ్యాలి

### - రేపు స్పాట్ సెంటర్ లలో నిరసన

### - టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు

బోనకల్, ప్రభాతవార్త :

2025 ఎస్ఎస్సి స్పాట్ రెమ్యూనరేషన్ మరియు 2024 సంవత్సరం లో నిర్వహించిన కుల గణన రెమ్యూనరేషన్ ఈ రోజు చెల్లింపులు చేయకుంటే ఏప్రిల్ 1 వ తేదీ రోజున ప్రారంభం అవుతున్న ఎస్ఎస్సి స్పాట్ కేంద్రాల్లో టీటీజాక్ ,యూనస్పక్ ,జాక్టో జే ఏ సి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు అన్నారు. బోనకల్ మండల కేంద్రంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 ఎస్ఎస్సి స్పాట్ నిర్వహించిన ఉపాధ్యాయులకు రె మ్యూనరేషన్ మరియు 2024లో సమగ్ర కుటుంబ సర్వే లో పాల్గొన్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఈరోజు వరకు పారితోషికం ఇవ్వకపోవడం పై పోరాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ విషయాలపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియా గారికి ఈరోజు రాష్ట్ర నాయకులు వినతి పత్రం ఇచ్చారని,వారు స్పందిస్తూ మా దృష్టిలో ఉంది క్లియర్ చేస్తామని తెలిపారు.ఇప్పటికే ఎస్ఎస్సి స్పాట్ టోకెన్స్ వచ్చాయి అలాగే కుల గణన టోకెన్లు తెప్పించుకొని వాటిని కూడా క్లియర్ చేస్తామని తెలిపారు.పెండింగులో ఉన్న 5 డీఏ లను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ బిల్లులు అన్ని క్లియర్ చేయాలని, స్పాట్ విధులకు సంబంధించి అనారోగ్యం తో ఇబ్బందులు పడుతున్న వారికి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్,జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు షేక్ ఉద్దండు షరీఫ్,గుగులోతు రామకృష్ణ, పి.సురేష్, సీనియర్ నాయకులు జి రాజశేఖర్,ఎన్. వీరబాబు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాక సహకార సంఘంలో మహాజన సభ సమావేశం




అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 31:

నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో నెల్లిపాక సొసైటీ పర్సన్ ఇంచార్జ్ డి.రాజు అధ్యక్షతన సోమవారం రైతులతో మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు, ఏకగ్రీవ తీర్మానాలు చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. ఈ క్రమంలో నెల్లిపాక సహకార సంఘం మాజీ అధ్యక్షులు మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్క సంఘ సభ్యుడు సహకరించాలని, సంఘ అభివృద్ధిలో భాగంగా నెల్లిపాక సహకార సంఘాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అగ్రభాగం లో నిలబెట్టటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రైతు సంఘం నాయకులు సర్గం బాల నరసయ్య, మాదిరెడ్డి వెంకటరెడ్డి, పగడాల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ధాన్యం కాటా వేసినందుకు హమాలి ఖర్చులు రైతులే చెల్లించాల్సి వస్తుందని, అతివృష్టి అనావృష్టి వలన ఇబ్బందులు ఏర్పడి,చీడపీడలను ఎదుర్కొని,సరైన దిగుబడులు రాక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఈ కాటా ఖర్చులను ప్రభుత్వమే చెల్లించాలని తీర్మానం చేయాలని వారు కోరారు. ఈ మహాజనసభ సందర్భంగా మల్లెల మడుగులో సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోడౌన్ ను రైతుల కోరిక మేరకు ఫంక్షన్ హాల్ గా మార్చాలని, అలాగే సంఘం తరఫున గ్యాస్ గోదాం ఏర్పాటు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో వెంకట్, సహకార సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ...







**కొత్తగూడెం, మార్చి 31 ప్రభాతవార్త:**
స్థానిక కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం, నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6 10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హాకీంపేటలో ఉన్న రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణుగోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# నరమేదం జరుగుతన్నా మోడి నోరు మెదపరెందుకో

**- సహజ వనరులు దోచుకునేందుకు మావోయిస్టులపై దాడులు**
**- కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు నిలుపుకోవాలి**
**- ప్రజా పోరాటాలే కమ్యూనిస్టు పార్టీకి అజెండా కావాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా**



**కొత్తగూడెం, మార్చి 31 ప్రభాతవార్త:**
అమెరికా సామ్రాజ్యవాద యుద్ధ పోకడలు ప్రపంచ శాంతికి పెనుప్రమాదంగా మారుతోందని, ఈ యుద్ధం భారీ ప్రాణ నష్టానికి, ప్రాంతీయ అస్థిరత్వానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విచ్చిన్నానికి దారితీసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా అన్నారు. జిల్లాలోని లక్ష్మీ దేవిపల్లి మండలం లోతువాగు ఎస్ఆర్ గార్డెన్స్ లో మంగళవారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా, ఇజ్రాయేల్ దేశాలు ఇరాన్ పై ఏక పక్ష యుద్ధం చేస్తున్నాయని, దీని వల్ల అమయాకులు సమిదలవుతున్నారని, సుమారు 3300 మందిని పొట్టన పెట్టుకున్నారని, పసి పిల్లలను కూడా వదల్లేదని మండిపడ్డారు. ఈ నరమేదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసం ఉందన్నారు. భారతదేశ నౌకాదళం పై దాడి జరిగినప్పటికీ, దేశంలో యుద్ధం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్రమోడి కనీసం నోరుమెదపక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. విదేశాంగ విధానానికి కట్టుబడ్డ మోడి మానవీయ కోణాన్ని మరిచారని చెప్పారు. అమెరికా ప్రక్కనే ఉన్న క్యూబాపై కూడా కత్తికట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధ కారణంగా దేశంలో పరిస్థితులు క్రమంగా మారిపోతున్నాయని, ధరలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలతో పాటు ఇతర నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ అగార్ పేరుతో 3 వేల మంది మావోయిస్టులను ప్రభుత్వం హతమార్చిందని, కేంద్ర పోకడల కారణంగా అనేక మంది లొంగి పోతున్నారని చెప్పారు. చర్చలకు రానివ్వకుండా మారణహోమం సృష్టిస్తూ భయానక వాతావరణాన్ని కల్పించారని చెప్పారు. మావోయిస్టు రహిత భారతాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన కేంద్రం ఆ దిశగా సత్ఫలితాలు సాధించామంటూ చెప్పుకుంటుందని అన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన ఉన్న సహజ వనరులను దోచుకునేందుకు కేంద్రం మావోయిస్టులను అడవుల నుండి బయటకు పంపుతోందని, అదానీ, అంబానీలకు అక్కడి సంపదను కారు చౌకగా కట్టబెట్టేందుకు బిజిపి చూస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వల పనితీరుపై ప్రశించే వారిని అర్బన్ నక్సలైట్లు అంటూ ముద్రవేసి వేదింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చే పెను ప్రమాదం ముంచుకొస్తోందని, దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు, రైతు రుణ మాఫీ తూతూ మంత్రంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కార్మికుల హక్కులను కాలరాస్తూ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సేవ్ సింగరేణి పేరుతో సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ముట్టడి కార్యక్రమం విజయ వంతమైందని, దీంతో ప్రభుత్వానికి తమ సత్తా ఎంటో చాటామని తెలిపారు. సింగరేణి కార్మికుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల విధానాన్ని అవలంభిస్తోందని తెలిపారు. రాజకీయ సయోధ్యకు తాము కట్టుబడే ఉన్నామని, కానీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేసేందుకు వెనుకంజ వేసేదే లేదని స్పష్టం చేశారు. కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, జర్నలిస్టుల సమస్యలపై శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తన గళాన్ని అసెంబ్లీలో వినిపిస్తున్నారని, చట్ట సభల్లో మన ప్రాతినిధ్యం పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటిరిగా బరిలోకి దిగి తమ సత్త ఎంటో చాటామని, కమ్యూనిస్టులను తక్కువ చేసి చూసిన, మాట్లాడిన వాళ్ల నోళ్లు ఎల్లబెట్టుకునే ఫలితాలు సమిష్టిగా రాబట్టడ గలిగామన్నారు. రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిద్దామని తెలిపారు. జి వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర రావు, మిరియాల రంగయ్యతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, ఎస్టి సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళీ, మువ్వా వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, రేసు ఎల్లయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసుమిల్లి సాయిబాబా, ఎస్ కే ఫహీం, డి శంకర్, బంధం నాగయ్య, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులు

**- ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 31 ప్రభాతవార్త:**



పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్సైలను,ఒక ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు.37 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై మీర్జా కమల్షా బేగ్, 37 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం దమ్మపేట పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై వంక రామరాఘవయ్య 36 సంవత్సరాలు తమ సేవలను అందించి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పరిశిక మల్లికార్జున రావు లు మంగళవారం నాడు పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ , జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం

– రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి: డీఎస్పీ సతీష్ కుమార్

***200 మంది డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన, హెల్మెట్,సీటు బెల్ట్ వినియోగంపై దృష్టి,మద్యం సేవించి డ్రైవింగ్‌పై కఠిన హెచ్చరిక.,అజాగ్రత్త డ్రైవింగ్ ప్రమాదాలకు కారణం,ట్రాఫిక్ పోలీసులు ఉన్నా లేకపోయినా నియమాలు పాటించాలి,రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ క్రమశిక్షణ అవసరంసిగ్నల్ అతిక్రమణ, తప్పు దారులపై అవగాహన, ప్రజల భద్రతే లక్ష్యం: పాల్వంచ పోలీసులు***

**పాల్వంచ టౌన్,మార్చి 31, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని డీఎస్పీ సతీష్ కుమార్ సూచించారు.మంగళవారం పాల్వంచ డీఎస్పీ కార్యాలయంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన"అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆటో డ్రైవర్లు,లారీ డ్రైవర్లు, ప్రజా,వస్తు రవాణా డ్రైవర్లు సుమారు 200 మందికి పైగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెల్మెట్ వినియోగం,సీటుబెల్ట్ ప్రాముఖ్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ వంటి అంశాలపై డీఎస్పీ వివరించారు.ట్రాఫిక్ పోలీసులు ఉన్నా లేకపోయినా వాహనం నడిపేటప్పుడు నియమాలను తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు.స్వీయ క్రమశిక్షణతో వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ వినియోగం,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్, ఓవర్‌లోడ్ వలన జరిగే ప్రమాదాల గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి,తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై తోట నాగరాజు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అట్టహాసంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రమాణ స్వీకారోత్సవం...

## - ఎలాంటి త్యాగాలాకైనా సిద్ధం..

## - రాష్ట్ర అధ్యక్షులు మారం, ప్రధాన కార్యదర్శి ముజీబ్





**ఖమ్మం టౌన్ ,ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగనికైనా సిద్దమని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి లోని టీఎన్జీవో భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు గా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సంగతి విధితమే. ఈ సందర్భంగా వారు భాద్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమానికి హాజరైన ఉద్యోగ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం సంక్షేమం, సమస్యల పరిష్కారించే ఎజెండాతో నిర్మాణమైందని అదే లక్ష ్యంతో ఎనిమిది దశబ్దాలుగా నిరంతరం పాటుపడుతోందని చెప్పారు. నూతంగా కార్యవర్గంలోకి వచ్చిన వారు సంఘ నియమావాళికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే ఎజెండా అన్నారు. మాపైన నమ్మకముంచి మమ్ముల్ని రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని జిల్లాల టిఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులకు కేంద్రసంఘం కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## - కేంద్ర నాయకత్వాన్ని సన్మానించిన ఖమ్మం నేతలు

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై పదవీ భాద్యతలు స్వీకరించిన జె ఏ సి చైర్మన్, టిఎన్జీస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి ఉమాదేవి, లను శాలువాలు, పూల, మాలాలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లా నిరంతరంగా శ్రమిస్తోందని దీనికి కేంద్ర సంఘం నాయకత్వం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు, అలాగే ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలో ప్రతినిధ్యం కల్పించినందుకు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, టిఎన్జీవోస్ జిల్లా అసోసియొట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, నాయకులు బిట్టా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## - కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జయపాల్..

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలోకి తీసుకున్న జడ్ ఎస్ జయపాల్ కు రాష్ట్ర సంఘం ప్రచార కార్యదర్శి పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లు జయపాల్ ను ఘనంగా సన్మానించారు. సంఘం ప్రతిష్ట ఇనుమాడించేలా నడుచుకోవాలని ఆకాంక్షి ంచారు ఈసందర్భంగా జయపాల్ మాట్లాడుతూ తనకు పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. తనకు కేంద్ర సంఘం లో అవకాశం కలిపించినదుకు అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపేరు కేంద్ర సంఘానికి ప్రతిపాదించినందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, అసోసియొట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గప్రసాద్, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు...


# బరువెక్కిన హృదయంతో జీవశాస్త్ర ఉపాధ్యాయుని ఉద్యోగ విరమణ వీడ్కోలు



**ఖమ్మం అర్బన్ ,మార్చి30(ప్రభాతవార్త):**
గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్య బోధన అందించి ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులను చేసిన బయ్యావరపు అమ్మాజీ జీవశాస్త్ర ఉపాధ్యాయుని నేడు ఉద్యోగ విరమణ చేసే సమయంలో ఆ పాఠశాల విద్యార్థులు బరువెక్కిన హృదయాలతో అభిమానం చాటుకున్నారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి డి సి బి సెక్రెటరీ నారాయణ,ఉపాధ్యాయ సంఘ నాయకులు నాగేశ్వరరావు , నాగమల్లేశ్వరరావు వైవి, విజయ్ లు హాజరైనారు. విద్యార్థులు ఉపాధ్యాయులచే కొలహాలంగా కార్యక్రమం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా బయ్యావరపు అమ్మాజీ మాట్లాడుతా..పిడి బి కృష్ణయ్య ఆధ్వర్యంలో అతిధులను విద్యార్థిని విద్యార్థులు ఫ్లాగ్ మార్చ్, కోలాటం స్కౌట్స్ అండ్ గైడ్స్ కలర్ పార్టీ స్వాగతం స్వాగతం పలికారని వచ్చిన వారందరూ ఇంత గొప్పగా ఆహ్వానం పలకడం మరెక్కడ చూడలేదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సాంబమూర్తి,ఉపాధ్యాయులు కృష్ణవేణి, శారద, సుధాకర్, హేమలత, స్వర్ణలత,దైవమనెమ్మ, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, సహదేవ్, రాజకుమారి ,జానమ్మ అరుణ ,బాలమణి మాజీ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణారావు వీరభద్రరావు ఉపధ్యాయ సంఘ నాయకులు బంధుమిత్రులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# మానవత్వం చాటుకున్న యలమందుల

## పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ



**ఖమ్మం అర్బన్,మార్చి 31(ప్రభాతవార్త):**
పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వానికి మారుపేరుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం, నగర అధ్యక్షులు అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం,1వ డివిజన్ లో మంగళవారం బోడ నాగేశ్వరరావు (చిన్న), బోడ ఉమ అనారోగ్యంతో మరణించి అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి, ఇరువురి కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి జగదీష్ మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. పేదవారికి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు. మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం, జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్ లో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానం

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త మార్చి 31:** భారత ప్రభుత్వం, అగ్నిపథ్ పతకంలో భాగంగా భారత సైనిక విభాగంలో అగ్నివీర్ గా చేరుటకు పురుష అభ్యర్థుల నుండి 2027 సవత్సరమునకు గాను దరఖాస్తులను కోరుచున్నారని జిల్లా యువజన,క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివాహం కాని పురుష అభ్యర్థులకు మాత్రమె అర్హులని ,8వ తరగతి ఆ పైన చదివిన వారు, 01.07.2005 నుండి 01.07.2009 మధ్యలో జన్మించిన వారై వుండాలని సూచించారు.ఆసక్తి అర్హత కలిగిన ఖమ్మం జిల్లాలోని యువకులు 01.04.2026 తేది లోపు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా వివరములను కొరకు దరఖాస్తు చేసుకోవలసినదిగా పేర్కొన్నారు.




# కొండెక్కిన చికెన్ ధరలు

## – తక్కువ మార్జిన్‌తో ఇబ్బంది పడుతున్న చికెన్ షాప్ యజమానులు

## – బందుకు పిలుపు

**ఖమ్మం అర్బన్,ప్రభాతవార్త,మార్చి 31:**



పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి . అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యాపారులు . సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు , పనిచేసే వర్కర్లకు జీతాలు , కరెంట్ బిల్లు కట్టుకోవాలి . ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు రి.నెం. 57/2004 ) అధ్యక్షులు పార సత్యనారాయణ అన్నారు . తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నాము కావున చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో కోరారు . పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బందు కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం , మయూరి శ్రీను , భవాని రాము , మధుపాల్ రెడ్డి , మురళి , యాసిన్ , వాసు , ఉదయ్ , నరేష్ , శేషగిరిరావు , హన్మంతరావు , శేఖర్ , రెహమాన్ తదితరులు పాల్గొన్నారు .

# ఎస్సీ కార్పొరేషన్ ఆన్లైన్ దరఖాస్తుల గడువు పొడిగింపు

## – ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు

## – ఏప్రిల్ 8 వరకు ఆన్‌లైన్ నమోదు గడువు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 31, ప్రభాతవార్త:**
షెడ్యూల్డ్ కులాల అభ్యర్థుల కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 202526 క్రింద బ్యాంకు లింకేజీతో ఆర్థిక మద్దతు, బ్యాంకు లింకేజీ లేని పథకాలను కల్పించేందుకు ఫేజ్1, ఫేజ్2లకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు గడువును ఏప్రిల్ 8 వరకు పొడిగించినట్లు ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు వెబ్ సైట్ ద్వారా ఏప్రిల్ 8 లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని, నమోదు చేసుకున్న దరఖాస్తుకు సంబంధిత పత్రాలను జతచేసి ఎంపీడీఓ/ మునిసిపల్ కార్యాలయంలో సమర్పించాలని, గడువు లోగా సమర్పించని దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోబడవని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల ఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సి కార్పొరేషన్ ఇడి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏప్రిల్ 3న దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

## – జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం మార్చి 31, ప్రభాత వార్త:** ఏప్రిల్ 3న ఉదయం 10 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వికలాంగునికి ఎలక్ట్రిక్ వాహనం వితరణకు హామీ

### - బిఆర్ఎస్ నాయకులు పోలిశెట్టి సత్తిబాబు

పినపాక,ప్రభాతవార్త, మార్చి 31:
మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలోసర్పంచ్ కొర్సా విజయలక్ష్మి తో కలిసి బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు పలు కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన సాంబయ్యసరితల కుమారుడు సత్యనారాయణ పుట్టుకతోనే వికలాంగుడని తెలుసుకున్న ఆయన ఎలక్ట్రిక్ వాహనం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ,ప్రజలతో ఎప్పుడూ ఉంటూ అవసరమైన సహాయం



అందిస్తానని అయన అన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ,ఉప సర్పంచ్ కల్ల చంటి తదితరులు పాల్గొన్నారు.




## పినపాక ఏజెన్సీలో హైలెవల్ వంతెనలు ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### - మంత్రి సీతక్కకు పినపాక ఎమ్మెల్యే పాయం వినతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 31:
పినపాక నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ను సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆమెకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, పినపాక, అశ్వాపురం,కరకగూడెం,గుండాల, అల్లపల్లి, బూర్గంపాడు సహా మొత్తం ఏడు మండలాల పరిధిలో మారుమూల ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని,. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని ప్రధాన, అంతర్గత (బీటీ) రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ముఖ్యంగా కనెక్టివిటీ లేని ప్రాంతాల్లో హైలెవల్ బ్రిడ్జిల (వంతెనలు) ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరినట్లు,మహిళా, శిశు



సంక్షేమంలో భాగంగా, నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్న సుమారు 173 అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ స్థలాలను కేటాయించి, సొంత (శాశ్వత) భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని, నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వినతిపత్రంలో పొందుపరిచినట్లు, అంగన్‌వాడీ టీచర్ల వేతనాలను పెంచడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అన్ని సమస్యలతో పాటు వినతి పత్రం పై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించినట్లు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నట్లు నియోజకవర్గంలోని రోడ్లు, బ్రిడ్జిలు, అంగన్‌వాడీ భవనాల సమస్యలతో పాటు, అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు అయన ప్రభాతవార్తకు తెలిపారు.

## ఏప్రిల్ 2న గ్రామసభలు

### - ఎంపిడివో వెంకటేశ్వరరావు


పినపాక, ప్రభాతవార్త, మార్చి 31:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సెక్రటరీలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన గ్రామసభల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. గ్రామసభలను సమయానికి నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నమోదు చేసి,వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాల అమలు,గ్రామాభివృద్ధి పనులపై సమగ్ర చర్చ జరిపి,ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. గ్రామస్థులందరూ గ్రామసభలకు హాజరై తమ సమస్యలను వెల్లడించాలని ఎంపీడీవో కోరారు.

## మహిళా ప్రయాణికులకు సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 31:** మణుగూరు ఆర్టీసీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని సురక్ష బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మహాలక్ష్మి పథకం ద్వారా 10000 కోట్లు ఆదా చేసుకున్నందుకు సమావేశం నిర్వహించారు. ఈ మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకొని తద్వారా 10000 కోట్లు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతిరోజు బస్సులలో ప్రయాణించే వివిధ వర్గాలకు చెందిన ఐదుగురు మహిళలను బహుమతులతో డిపో మేనేజర్ శ్యాంసుందర్ సత్కరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్



నాగ ప్రసాద్, సమితి సింగారం సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ , మహిళలు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పోడియం బాలరాజు

అశ్వాపురం, ప్రభాతవార్త మార్చి 31:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అశ్వాపురం మండలానికి చెందిన పోడియం బాలరాజు ఎంపిక అయ్యారు. ఈ ఎంపిక పట్ల వారు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు .తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటు పడతానని వారు తెలిపారు.

## మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన

### - నిరుపేదలకు గొడుగులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 31:** లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్, లైన్స్ క్లబ్ మణుగూరు మగువ ప్రెసిడెంట్ వన్నం నాగదేవి ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ సామాజిక అవగాహన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం మణుగూరులో చైల్డ్ హుడ్ క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన ప్రజలకు కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా చైల్డ్ క్యాన్సర్ ఎన్ని రకాలు ఏ విధంగా వ్యాపిస్తుంది నివారణ చర్యలపై ముద్రించిన కరపత్రాలను మణుగూరు లోని అంబేద్కర్ సెంటర్,తెలంగాణ చౌరస్తాలో పంపిణీ



చేశారు. అనంతరం వేసవికాలంలో చర్మకారులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని ఇద్దరు చర్మకారులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ ముత్తం శెట్టి నాగేశ్వరరావు, క్లబ్ సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు, మేదరమెట్ల లక్ష్మి, క్లబ్ సభ్యులు ధరణి, రాధిక, బండారు వాణిశ్రీ అక్కి త రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామంలో పర్యటించిన ఎంపిడిఓ



అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 31;
అశ్వాపురం ఎంపిడిఓ జి. ముత్యాలరావు సోమవారం వెంకటాపురం గ్రామపంచాయతీ లో పర్యటించారు.గ్రామ పంచాయతీ లోని మామిళ్ళవాయి పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తగు సూచనలు ఇచ్చారు. వలస ఆదివాసి ఆవాస ప్రాంతాలను సందర్శించి వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని పంచాయతీ పాలకవర్గాన్ని ఆదేశించినారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ను సందర్శించి త్వరగా పూర్తి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడకం మూలమ్మ, పంచాయతీ కార్యదర్శి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధం వద్దు శాంతి ముద్దు

### - ఈ నెల 4న శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి

### - మణుగూరు ఏరియా ఐఎఫ్ టీయూ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 31:
మణుగూరులో ఈ నెల 4 వ తేదీ శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని మణుగూరు ఏరియాలో మంగళవారం విస్తృతంగా కరపత్రాల ప్రచారం ద్వారా ప్రచారం నిర్వహించారు. ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో మణుగూరు ఏరియా అఖిలపక్ష రాజకీయ పార్టీలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు మణుగూరులో నిర్వహించదానికి పెట్టిన శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా లోని వివిధ గలు డిపార్ట్మెంట్లలో ఓసి



2, కె సి ఎస్ పి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్, సివిల్, సింగరేణి రైల్వే , రోడ్స్, సివిక్, లలో కరపత్రాలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్, సంజీవరావు, తోడేటి భద్రం,కుంట రవి, భూక్యా నగేష్, వీర్రాజు, రజబ్ అలీ, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, జి శ్రీనివాస్, రవి, నాగరాజు ,ఎల్లమ్మ, కుమారి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన అంటే మాటలు చెప్పడం కాదు..

**- హామీలు నెరవేర్చండి**

**ఇల్లందు, మార్చి 31, ప్రభాతవార్త:**
గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని బిఆర్ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, జిల్లా నాయకుడు సిలువేరు సత్యనారాయణ లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు లపై ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాయకుల పనితీరు మాట విధానం ఏ విధంగా ఉంది కొత్తగా అధికారంలోకి వచ్చిన మీ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట విధానం ఏ విధంగా ఉందో ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా పాలన అని చెప్పుకుంటూ మాటలతోనే బురిడీ కొట్టించే పరిపాలన చేస్తున్నారే తప్ప ఎక్కడ కూడా ప్రజలకు ఉపయోగకరమైన పని



కానీ ప్రజలు మెచ్చే విధమైన భాష కానీ మాట్లాడిన దాఖలాలు లేవని విమర్శించారు. రాఘవ కన్స్ట్రక్షన్ గొప్ప గొప్ప ప్రాజెక్టులు నిర్మించిందని అనడం సరికాదన్నారు. ఇప్పటికైనా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ ఇల్లందు ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, మాజీ వార్డు కౌన్సిలర్ తోట లలితా శారదా, నాయకులు అజ్మీరా బావ్ సింగ్ నాయక్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, చాంద్ పాషా, మీర్జా బేగ్, నాయకులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం...

**- రోడ్డు ప్రమాదాలను అరికడదాం**

**- ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు**

**టేకులపల్లి మార్చి 31 ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదాల నివారణకు తమ బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ స్వయ నియంత్రణ పాటించాలని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు అన్నారు కోయగూడెం కేఓసీలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ఐ పి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించేందుకు అరైవ్.. అలైవ్ 2026 ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియ మాల గురించి వివరించారు. డ్రైవింగ్లో స్వీయ క్రమశిక్షణ ఉంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు న్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవిం గ్,




రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించివివరించారు. కే ఓ సి మేనేజర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఓబి లోని కార్మికులు డ్రైవింగ్ లో పలు నిబంధన లు పాటించి, క్షేమంగా ఇంటికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో బోడ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి టేకులపల్లి ఎస్సై రాజేందర్ పోలీస్ సిబ్బంది ఓబి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడి పదవి విరమణకు హాజరైన హాథిరాం నాయక్

**టేకులపల్లి మార్చి 31 ప్రభాతవార్త:**
టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ రావు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై పారిని సాలువాతో సత్కరించి బోకే అందించిన గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హాథిరాం నాయక్ పార్వతి దంపతులు ఈ సందర్భంగా 35 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఎంతోమంది విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి మంచి విద్యావంతులుగా అందజేశారని వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ రావు, రంగారావు,




చందర్ సింగ్, సురేష్, రవీందర్, శేఖర్, సీతమ్మ, భారతి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన యాకూబ్ షావలి

**- చనిపోయిన మున్సిపల్ కార్మికుల కుటుంబాల నుండి, ఒకరికి ఉద్యోగం కల్పించాలి**

**ఇల్లందు అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త:**
ఇల్లందు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్,రీ, నం, హెచ్ 96, టియుసిఐ (అనుబంధం) ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి, హాజరైన కోరం కనకయ్య ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేకి టిపిఎండబ్ల్యూయు అనుబంధ పారిశుద్ధ్య కార్మికుల చనిపోయిన కుటుంబాలతో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గారికి వారు వివరిస్తూ గత ఐదు పాలకవర్గాల చైర్మన్లు చనిపోయిన కుటుంబాల నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్మికులకు ప్రభుత్వం ద్వారా జీతాలు రావని ఇల్లెందు పట్టణంలో వ్యాపారస్తులు కుటుంబ యజమానులు కట్టే ఇంటి పన్ను నీటి పనుల ద్వారానే ఈ కార్మికుల



జీతాలు చెల్లిస్తారని వారన్నారు. పాలకవర్గం తీసుకోవాలని కోరిన కమిషనర్ ప్రభుత్వం ద్వారా నాకు అనుమతి కావాలని అన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ డిఎంఏ ఆఫీసుకు వెళ్లిన అక్కడ ఎవరు రెస్పాండ్ అవుతలేరని తెలియజేశారు. ఎమ్మెల్యే గారి జ్యోతిష్యం చేసుకొని పాలకవర్గం ద్వారా కమిషనర్ కి ఈ కార్మికులు తీసుకునే విధంగా చూడాలని చనిపోయిన కుటుంబాలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే గారితో పాటు చైర్మన్ వైస్ చైర్మన్, తోటి కౌన్సిలర్లు పాల్గొనగా మృతులు దేవుళ్ళపల్లి మోహన్ రావు ఆక్కపాక శ్రీధర్, చొప్పరి సంపత్, మాతంగి కొమరయ్య జాడి శివకుమారి, పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసనగా - వంట వార్పు కార్యక్రమం

**టేకులపల్లి మార్చి 31 ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఆర్టిజన్ అన్మాడ్ మీటర్ రీడర్ కార్మికులు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి ముందుకు తీసుకువెళ్లి కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ భద్రాద్రి జిల్లా డివిజన్ చైర్మన్ భుక్య మోతి రామ్ నాయక్, జరుపులా రాజేందర్ నాయక్, జేఏసీ కో కన్వీనర్ కత్తి కోటేష్, జగ్గయ్య, రుక్మయ్య, లచ్చు, అనిల్, రాము, షకీల్, కుమార్, తదితరులు తమ సమస్యల గురించి ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారని వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి విద్యుత్ రంగంలో పనిచేస్తున్న వేళా అధికారం సమస్యలను పరిష్కరించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలిపారు




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# వసతి గృహంలో హెల్త్ క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 31:**



మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల లంక మల్లారం టీజీ టీడబ్ల్యూ యూ ఆర్జేసీ లో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పిల్లలకు వేసవి కాలంలో డీహైడ్రేషన్ కు లోనూ కాకుండా నీరు ఎక్కువగా తీసుకోవడం, చల్లని ప్రదేశం లో ఉండడం,మధ్యాహ్నం పూట ఎండ కు వెళ్లకుండాలని మరియు టిబి ముక్త్ భారత్ లో భాగంగా టిబి లక్షణాలు వ్యాప్తి, నివారణ చర్యలు గురించి డా. సునీల్ వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ పరంగిణీ, రాంప్రసాద్, కృష్ణ, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని విమర్శిస్తే సహించం

**- దళిత ఎమ్మెల్యే కడియంకు కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**- మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 31:**
ప్రజాసేవకే అంకితమై ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని విమర్శస్తే సహించమని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాశ్రేయస్సు కోసం పని చేస్తున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కేటీఆర్, హరీష్ రావులు చేసిన ఆరోపణలు సరికాదని పేర్కొన్నారు. ప్రజాప్రతినిది ని రాజకీయపరంగా ఎదురుకోవాలని తప్ప కుటుంబ సభ్యులను ప్రజాక్షేత్రంలో తీసుకువచ్చి పై శాచిక ఆనందం ప్రజల మెప్పు పొందలనే ఆలోచన నీచమైందని అన్నారు. ప్రజలు గెలిపించింది ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తప్ప చట్టసభల్లో వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం సరికాదు అని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే ప్రజా సమస్యలపై చట్టసభలో చర్చించాలి తప్ప సిగ్గుమాలిన విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యంగా దళిత ఎమ్మెల్యే కడియంకు కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి తన స్థాయికి మించి బి ఆర్ ఎస్ నాయకుల మెప్పుకోసం వారిని ప్రసన్నం చేసుకునేందుకు తన తండ్రి వయసులో వున్నా దళిత నాయకుడు పై వ్యాఖ్యలు చేయడం, సైగలు చేయడం సరైనకాదని పద్ధతి కాదు అని అన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణమం ఎదురు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి శివ సైదులు, సమీతి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వార్డు సభ్యులు కొలపిన్ని మానస మండల నాయకులు తూపూడి శ్రీను, షేక్ అబ్దుల్లా చప్పిడి సుబ్రహ్మణ్యం, బొజ్జ త్రిమూర్తులు పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాంప్‌కు అనూహ్య స్పందన



**తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త**

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌కు స్పందన లభించింది. గత రెండు రోజుల నుండి వైద్యాధికారి కె. ప్రత్యూష చేసిన ప్రచారం ద్వారా రోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు 320 మంది రోగులు హాజరు కాగా 57 మందిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రి వెళ్ళేందుకు సలహాలు ఇచ్చారు. ఆర్థోపెడిక్, గైనకాలజీ, సాధారణ వైద్యం, కంటి విభాగంలో సంబంధిత



వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా టి హబ్ ద్వారా 64 నమూనాలను సేకరించగా 62 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణ విశాలంగా ఉండటంతో ఆసుపత్రి సిబ్బంది రోగులకు వైద్య సేవలందించడంతో విజయవంతమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు, డిప్యూటి తహశీల్దార్ ఎస్‌డి. రెహమాన్, ఎస్సై వెంకట కృష్ణ, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## ప్రశాంతంగా తల్లాడ పంచాయితీ కాంప్లెక్స్ వేలం

**తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త**



గ్రామపంచాయితీ కాంప్లెక్స్‌లో వ్యాపారాలు నిర్వహించే వారు పంచాయితీ రాజ్ నిబంధనలు పాటించాలని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కోరారు. మంగళవారం గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ వేలంలో మాట్లాడుతూ కాంప్లెక్స్ నిర్వహణ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, పక్క వారికి ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు, బిల్ కలెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## సర్టిఫికేట్ల విషయంలో జాప్యం వద్దు

**తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త**



విద్యార్థుల సర్టిఫికేట్ల విషయంలో జాప్యం జరగవద్దని కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎంపిఓ ఏ. సురేష్, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, డిటి. ఎస్‌డి రెహ్మాన్, సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్‌తో పాటు జిపిఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్టిఫికేట్లు నిర్ణీత గడువులోగా మంజూరు చేయాలని, పెండింగ్ పనుల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, సాదా బైనామాలపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే రాత్రి సమయాల్లో టిప్పర్ల ద్వారా గ్రావెల్ సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందుతుందని, జిపిఓలు అవసరమైతే రాత్రి సమయాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

## శ్రీనన్న ఆదరణ చూసి తట్టుకోలేక అసత్య ఆరోపణలు



**దమ్మపేట, మార్చి 31 ప్రభాతవార్త:**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనన్న కు ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి తట్టుకోలేకే బిఆరఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు వార్డు సభ్యుడు శివనాగరాజు పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని బిఆరఎస్ శాసనసభ్యుడు హరీష్ రావు పై విమర్శలు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ప్రజాధారణ చూసి అసత్యఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయాల్లో రాకముందే వ్యాపార రంగంలోఒక్కొక్క మెట్టు ఎదిగి తనదైన శైలిలో ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని, అలాంటి నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం వల్ల బిఆరఎస్ నాయకులు ప్రజల్లో మరింత చులకన అవుతారని పేర్కొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం



**అశ్వారావుపేట రూరల్, మార్చి 31 ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి మన్‌కిబాత్ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబర్చిన వ్యవసాయ కళాశాల విద్యార్థులను మంగళవారం డీన్ డాక్టర్ హేమంత కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భారత్ యంగ్ లీడర్ డైలాగ్ లో భాగంగా నాలుగో దశకు చేరుకొని ఢిల్లీ వెళ్లి ప్రజెంటేషన్ ఇచ్చిన ఎస్ సాత్విక రెండో సంవత్సరం విద్యార్థినిను సన్మానించారు. అదేవిధంగా వికసిత్ భారత్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న మహర్షి వేద వ్యాస్ 2 సంవత్సరం విద్యార్థి ను కూడాసన్మానించడం జరిగింది. తదుపరివారు కళాశాలలో విద్యార్థులు రాష్ట్ర,జాతీయస్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరిచి గెలుపొందిన వారిని ప్రసంశించారు. అలాగే ఇతర విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యతను కూడా ప్రదర్శించి భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ వారి ప్రతిభ ను కనపరచాలని అదే ఒక ఉపాధ్యాయుడికి సరైన గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ నాగాంజలి, రాంప్రసాద్, జంబమ్మ, డాక్టర్ శిరీష, దీపక్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన



**అశ్వారావుపేట రూరల్, మార్చి 31 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో పోలీస్‌ల ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పైఐ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక ప్రధాన సెంటర్‌లో సిఐ నాగరాజు వాహన దారులకు ఎరైవ్ టు ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహ దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్సు కలిగి ఉండాలని, ఇద్దరి కంటే ఎక్కువ ప్రయాణించరాదని, నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగం మంచిది కాదని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎసఐ అఖిల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## న్యాయమూర్తిని కలిసిన బార్ నూతన కమిటీ



**దమ్మపేట రూరల్ మార్చి 31 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ను దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళి కొత్త కమిటీ సభ్యులతో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా శాలువతో సత్కరించారు. కోర్టుకు కావలసిన సిబ్బంది,ఇతర సమస్యల గురించి న్యాయమూర్తికి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ముప్పడి శ్యామ్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి లక్కినేని నరేంద్రబాబు, కార్యదర్శి తుమ్మ రాంబాబు, కోశాధికారి తామ బాలరాజు, న్యాయవాదులు షేక్ దర్గా వాలి, కాలం సంధ్యారాణి, నల్లపు ఉదయ్ కుమార్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, గద్దల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## నాలుగు రాష్ట్రాల కబడ్డి పోటీలు నిర్వహించడం అభినందనీయం

**తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, అంతర్జాతీయ చెస్ ఛాంపియన్ శీలం రఘురామిరెడ్డి**

**తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రాష్ట్రాల కబడ్డి పోటీలు నిర్వహించడం అభినందనీయం అని తల్లాడ తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, అంతర్జాతీయ చెస్ ఛాంపియన్ శీలం రఘురామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో శ్రీ వెంకటా చలపతి దేవస్థానం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కబడ్డి పోటీలను ప్రారంభించిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ సాధారణంగా జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహించాలంటే పట్టణాల్లో నిర్వాహకులకు ఇబ్బంది కలుగుతుండగా మారు మూల గ్రామమైన కుర్నవల్లిలో నాలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డి పోటీలు నిర్వహించి, సామాన్యుడికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయం అని కొనియాడారు. కమిటి సభ్యులు పట్టుదలతో క్రీడలు నిర్వహించి, శ్రీకారం చుట్టడం మంచి సంప్రదాయం అని ఈ సందర్భంగా క్రీడలు హుందాగా నిర్వహించి, క్రీడాకారుల్లో ఆత్మస్థైర్యం నింపేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట చలపతి దేవస్థాన చైర్మన్ అయిలూరి శ్రీనివాసరెడ్డి, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, నాయకులు అన్నెం పోతురాజు కోటయ్య, దిరిశాల నరసింహారావు, అయిలూరి శేషిరెడ్డి, కుప్పెర్ల రామారావు, కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు జట్టుతో అధికారులు ఫొటోలు దిగారు.



# గిరిజనుల అభివృద్ధి కోసం ఖమ్మంలో ఐటీడీఏ ను వెంటనే ఏర్పాటు చేయాలి

**తెలంగాణ గిరిజన సంఘం**

**జిల్లాప్రధాన కార్యదర్శి**

**భూక్యా.వీరభద్రం డిమాం డ్**

**ఏన్కూరు,మార్చి 31, ప్రభాతవార్త.:**



గిరిజనుల అభివృద్ధి కోసం ఖమ్మం జిల్లాలో ఐటీడీఏను వెంటనే ఏర్పాటు చే యాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీర భ ద్రం డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ గిరిజన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం భూక్యా లక్మా నాయక్ అధ్య క్షత జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయన ప్రస్తావించారు.ఖమ్మం జిల్లాలో సుమారు 4.లక్షల మంది గిరిజనులు ఉన్నప్పటికీ..వారి అభివృద్ధికి తగిన చ ర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు.ఖమ్మం మరియు వైరా ని యోజకవర్గ కేంద్రాల్లో మంజూరైన గిరిజన భవనాల నిర్మాణాన్ని వెంటనే పూ ర్తి చేయాలని.. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద గిరిజన విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న రుణాలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.గిరిజన యువతకు ఉపాధి అవకాశాల కోసం ఖమ్మంలో ప్రత్యేక ఎంప్లాయిమెంట్ బో ర్డు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.ఏజెన్సీ మండలాల అభివృద్ధికి బడ్జెట్ లో నిధులు తగిన స్థాయిలో కేటాయించలేదని ఆయన విమర్శించా రు.బడ్జెట్ లో ఏజెన్సీ మండల అభివృద్ధి కోసం నిధులు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను యాభై పడకల ఆసుపత్రిని..కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చి అన్ని వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ట్రైకార్ క్రింద పెండింగ్‌లో ఉన్న రుణాలను వెంటనే విడుదల చేయాలని..వివిధ గ్రా మాలలో గిరిజనులు..పేదలు 50 సంవత్సరాలుగా సాగు చేస్తున్న అసైన్ భూ ములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్ లో గిరిజనుల సంక్షేమానికి మరింత నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.గిరిజనుల సమస్యల కోసంతెలంగాణ గిరిజన సంఘం పోరాటాలను మరింత బలోపేతం చేస్తుందని ఆ యన అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షు లు బానోతు బాలాజీ,బానోతు గోపికృష్ణ, బానోతు శ్రీను,తదితరులు పాలుగొ న్నారు.




# గ్రీన్ ఫీల్డ్ హైవే ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**వైరా టౌన్ మార్చి 31 (ప్రభాత వార్త)**



వైరా మండలం లోని గ్రీన్ ఫీల్డ్ హైవే ను ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్టు మేనేజర్ దివ్య తో కలిసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. త్వరలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సోమవరం గ్రామం నుంచి వైరా పట్టణం రింగ్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. వైరా రింగ్ రోడ్ సెంటర్ నందు రోడ్డు ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.వాహనదారులు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగాఉండాలని,వాహనదారులు సీట్ బెల్ట్ ,హెల్మెట్లు ధరించాలని,మైనర్లకు వాహనాలుఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దని సూచించారు.కార్యక్రమంలో వైరా ఏసీపీ సారంగపాణి,సిఐ వెంకటప్రసాద్,ఎస్సై లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆహ్వానించిన జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

**కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మ హాసభ, గొర్రెల పెంపకం దారుల సంఘం ఏప్రిల్ 5న ఉదయం 10:30 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లా యా దవ కురుమ ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన సభకు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మంగళవారం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసి ఆహ్వా నించారు.ఇలాంటి కార్యక్రమం చేపట్టిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులను అభినందిస్తూ, యాదవ కురుమల కోసం చేసే ఎలాంటి మంచి కార్యక్రమానికైనా, ఎప్పుడు పిలిచినా వస్తానని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలి పినట్లుగా మేకల మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తురక గూడెం సర్పంచ్ బుర్ర కృష్ణ, బాలిన శ్రీశైలం, చిలక ల వెంకటేశ్వర్లు,రాజు యాదవ్,ఊరు బెండి వెంకటేష్ యాదవ్, కన్నెబోయిన సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

**కారేపల్లి మార్చి 31 ప్రభాతవార్త**

గాలి కుంటి వ్యాధికి సంబంధించి గ్రామపంచాయతీలో టీకా కార్యక్రమాన్ని రేగుల గూడెం సర్పంచ్ మోతి వీరస్వామి ప్రారంభించారు. రేకులగూడెం గ్రామపంచాయతీ అనంతరం గ్రామంలో మంగళవారం పశువులకు సంబంధించి గాలికుంటు వ్యాధి బారిన పడకుండా ముందస్తుగా టీకా కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు సంబంధించి వచ్చే రోగాలను తట్టుకునే విధంగా చేపడుతున్న టీకా కార్యక్రమానికి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు వేసవికాలంలో పంచాయతీలో పశువులకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవులసత్యనారాయణ వార్డు సభ్యులు పి కార్తీక్ కమలాపురం పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచులకు పంచాయితీ పెట్టిన నిధులు

**పంచాయతీలలో తాజా మాజీల మధ్య కోల్డ్ వార్**

**కారేపల్లి మార్చి 31 ప్రభాతవార్త**

15వ ఫైనాన్స్ కు సంబంధించిన నిధులు ఇటీవల సింగరేణి మండలంలో నాలుగు దఫాలుగా పంచాయతీల ఎకౌంట్లో పైకం సమకావడంతో గ్రామపంచాయతీలలో తాజా మాజీ సర్పంచుల మధ్య కోల్డ్ వార్ నెలకొంది. పలు గ్రామపంచాయతీలో వచ్చిన నిధులు మా పెండింగ్ బిల్లులకు చెల్లించాలని మాజీ సర్పంచులు పట్టు పట్టడంతో ప్రస్తుత సర్పంచులు బిల్లును చెల్లించడానికి నిరాకరించడంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది.చూసావా గ్రాంట్ ఇచ్చిందట నిధులు విడుదల కాక గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు నిలిచిపోయిన తరుణంలో ఇటీవల 15వ ఆర్థిక సంఘం సంబంధించి 23 24 సంవత్సరం నిధులు కొంత గ్రామపంచాయతీల ఖాతాలలో జమ కావడంతో ఆ నిధులకు సంబంధించి మండలంలో తాజా మాజీ సర్పంచులకు"పంచాయితీ" పెట్టినట్లుగా తెలుస్తుంది. వివరాల్లోకెళ్తే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ నెలలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు తమ పదవి బాధ్యతలు చేపట్టి రెండు నెలలు దాటింది. అయితే ఇటీవల 15 ఫైనాన్స్ కు సంబంధించి జిల్లాకు 18 కోట్లు కేటాయించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడంతో.. ఇన్ని రోజులుగా ఈ 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసింది. పంచాయతీల పదవీ కాలం పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్రం నిలిపివేసింది.కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం.. ప్రజల చేత ఎన్నికైన సర్పంచ్లు ఉంటేనే ఈ ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీ అకౌంట్లలోకి ట్రాన్స్ఫర్ చేస్తారు. ఈ నిధులను గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు వినియోగించాల్సి ఉంటుంది. గ్రామాల్లో మంచినీటి సరఫరా, పారిశుద్ధం, ఇతర అవసరాల కోసం ఖర్చు చేయనున్నారు. కాగా 15వ ఫైనాన్స్ నిధులు సింగరేణి మండలానికి ఒక కోటి 27 లక్షల 35 వేల 87941 గ్రామపంచాయతీల ఎకౌంట్లో జమయ్యాయి. అయితే 2023 24 ఆర్థిక సంవత్సరంలోచేసిన పనులకు సంబంధించి గత పంచాయతీ పాలకవర్గం కు చెల్లించాల్సి ఉంటుంది అయితే నూతనంగా సర్పంచులకు ప్రస్తుతము గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు చేయాలంటే మా పరిస్థితి ఏంటి అని మండల అధికారులను ప్రశ్నిస్తున్నారు. కొంతమంది సర్పంచులు ఆ నిధులను పాత బకాయిలకు ఇవ్వటానికి సశే మీరా ఒప్పుకోవటం లేదు . దీంతో మాజీ తాజా సర్పంచుల మధ్య వివాదాలకు తావిచ్చినట్లుగా మారింది. దీనికి సంబంధించి ప్రతిరోజు ఎంపీడీవో కార్యాలయానికి మాజీ సర్పంచులు ప్రస్తుత సర్పంచులు అధికారుల చుట్టూ ప్రదక్షి ణాలు చేయడం ఆరంభించారు. అయితే మండల అధికారులు మాత్రం సర్పంచులకు నచ్చచెప్పి ప్రయత్నం చేస్తున్నారు. కాగా నిధుల విషయమై ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ను వివరణ అడగ్గా 2023 24 సంవత్సరాలకు సంబంధించి ట్రాక్టర్ పెండింగ్ ఈఎంఐలు పారిశుధ్యం పనులకు సంబంధించి చెల్లించాల్సి ఉంటుందన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండా

**పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్**

**కారేపల్లి మార్చి 31ప్రభాతవార్త**

సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా గా భావిస్తూ పంచాయతీ లక్ష్యంగా పనిచేద్దామని అప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని అప్పాయి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం పాలకవర్గ సమావేశం పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూగ్రామాల్లో వీధులు పరిసరాల పరిశుభ్రత లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపు చాలు అన్నారు. గ్రామపంచాయతీలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ సహకారంతో పంచాయతీల ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రెండు చోట్ల సీసీ రహదారులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజల కు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. పంచాయతీ సిబ్బంది తమ విధులను తప్పనిసరిగా నిర్వర్తించాలని సూచించారు. పాలకవర్గ సమావేశంలో వార్డుల వారీగా సమస్యలను గుర్తించి దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు ఇంట్లో నీరు రహదారిపైకి రాకుండా తప్పనిసరిగా ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ పరికరాలు రహదారి మార్గాలపై ఉంచకూడదని ప్రమాదాలు జరిగితే సంబంధిత యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి కుంజా కృష్ణ ప్రసాద్ గుగులోతు తిరుపతమ్మ రమేష్ మాలోతు విజయ తదితరులు పాల్గొన్నారు. వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యంతో వాహనాలు నడపొద్దు

**- ఏసిపి వసుంధర యాదవ్**

**పెనుబల్లి, మార్చి 31, ప్రభాతవార్త:**

హెల్మెట్ మీ కోసం, మీ కుటుంబం కోసం ధరించాల్సిన రక్షణ కవచమని ఏసిపి వసుంధర యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన ప్రయాణాలను ప్రోత్సహించేందుకు ఏసిపి, సిఐ ముత్తు లింగం, ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం వివిం బంజర్ రింగ్ సెంటర్లో నిర్వహించారు. ప్రమాదాల సమయంలో తలకు గాయాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షి స్తుందో ఈ అవగాహన ద్వారా వివరించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షి తమైన ప్రయాణం చేయాలన్నారు.



సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిరక్ష ్యంతో, తాగి వాహనాలు నడిపి కుటుంబాలను శోకసముద్రంలో రోడ్డు మీదకు నెట్ట వద్దని కోరారు.




## సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు..

- కమిషనర్, మేనేజర్, గృహాలు ఏసీబీ సోదాలు..
- ఏసీబీ డిఎస్పితో పాటు 18 మంది బృందం సోదాలు...
- ఫిర్యాదులు మేరకే తనిఖీలకు వచ్చాం
- ఏసీబీ డిఎస్పి రమేష్..

**సత్తుపల్లి మార్చి 31 ప్రభాతవార్త :**

సత్తుపల్లి సర్దార్ జలగం వెంగళరావు మున్సిపల్ కార్యాలయంలో ఉమ్మడి



ఖమ్మం జిల్లా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డిఎస్పి వై రమేష్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులు గల బృందం మంగళవారం ఆకస్మికంగా కార్యాలయానికి ప్రవేశించి తనిఖీలు ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు అవినీతి నిరోధక శాఖ అధికారులు (ఏసీబీ) ఏనాడు వచ్చిన దాఖలాలు లేవు, మున్సిపల్ నూతన పాలకవర్గం ఏర్పడిన నెలలోపులోనే ఈ ఏసీబీ తనిఖీలకు రావటంతో సత్తుపల్లి పట్టణంలో ఈ సంఘటన సంచలనం కలిగించింది. డి.ఎస్.పి రమేష్ ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు తోపాటు మరో 14 మంది సభ్యులు గల ఏసీబీ బృందం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మున్సిపల్ కార్యాలయానికి ఆకస్మికంగా వచ్చి కార్యాలయానికి తలుపులు వేసి సిబ్బంది దగ్గర ఉన్నటువంటి సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని లోన నుండి బయటికి ఎవరు వెళ్ళవద్దని కార్యాలయంలోని తలుపులు మూసివేసి నాలుగు బృందాలుగా విడిపోయి వారు రెవెన్యూ, టౌన్ ప్లానింగు, పారిశుధ్యం, ఇంజనీరింగ్ ,అకౌంట్స్, బిల్ కలెక్టర్, తదితర విభాగాలలో రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఇళ్లను ఒక బృందం వెళ్లి సోదాలు చేయడం జరిగింది. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడక ముందు గత ఏడాది అధికారుల పాలనలో మున్సిపాలిటీలో జరిగిన అవినీతి అక్రమాలు లావాదేవీలపై ఏసీబీ అధికారులకు, 10 64 నెంబర్ కు, ఫిర్యాదులు చేయటంతో ఏసీబీ డిఎస్పి రమేష్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులు గల బృందం ఆకస్మికంగా వచ్చి దాడులు చేయడం జరిగింది. ఫిర్యాదులు రావడంతో వచ్చాం ఏసీబీ డి.ఎస్.పి...సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు రావటం వల్ల తాము తనిఖీలు కు వచ్చామని ఉమ్మడిఖమ్మం జిల్లా ఎసిబి డిఎస్పి వై రమేష్ మంగళవారం విలేకరులకు తెలిపారు. మున్సిపాలిటీలోని రెవెన్యూ ప్లానింగు పారిశుధ్యం సెక్షన్లతోపాటు హౌస్ టాక్స్ విషయంలో సిబ్బంది నిరక్ష ్యంగా వ్యవహరించి వసూళ్లు చేయడం లేదని, అధికారులు సకాలంలో కార్యాలయానికి హాజరు కాకపోవటం, పరిపాలనలో ఇబ్బంది ఉన్నాయని ఆయన వెల్లడించారు. మున్సిపాలిటీకి ఆదాయం టాక్సు వసూళ్లలని వీటి విషయంలోనే తాము రికార్డులు పరిశీలిస్తున్నామని, కరప్షన్ పై ఆయన వెల్లడించలేదు. సాధారణంగా కార్యాలయం అధిపతి ఇళ్లను సోదాలు చేస్తామని, దానిలో భాగమేమున్సిపల్ కమిషనర్ నరసింహం, మేనేజర్ శ్రీనివాసరావు గృహాలను సోదాలు చేయటం జరిగిందని డీఎస్పీ రమేష్ తెలిపారు. కార్యాలయంలో తనిఖీలు రాత్రి తొమ్మిది గంటల వరకు కొనసాగుతూనే ఉన్నాయి.



## కిష్టారం పంచాయితీలో త్రాగునీరు పారిశుద్ధంపై సర్పంచ్ దృష్టి

**సత్తుపల్లి మార్చి 31 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామపంచాయతీ లోని సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు త్రాగునీరు పారిశుద్ధం డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇప్పటినుంచే త్రాగునీటి పథకంపై ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పంచాయతీ లోని వీధులలో పారిశుధ్య కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారు. అలాగే వీధులలో డ్రైనేజీ వ్యవస్థ కాలవలో మట్టి వివిధ రకాల చెత్త చెదారాలతో పూడిపోయి ఉండటంతో అట్టి డ్రైనేజీలను సర్పంచి నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు దగ్గరుండి శుభ్రం చేయిస్తున్నారు.గ్రామ శుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం నాగరాణి , వార్డ్ సభ్యులు వాడే భవాని, పత్తిపాటి



అశోక్, సురటి వెంకటరమణ,పత్తిపాటి మరియమ్మ, బాణాల రవి , అలాగే కార్యకర్తలు తాళ్ల రమేష్, శీలం వెంకటేశ్వరరావు, దొంత బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిటైర్డ్ సింగరేణి ఉద్యోగిని సన్మానించిన ఏఐటీయూసీ...

**సత్తుపల్లి మార్చి 31 ప్రభాతవార్త :**

సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జేవిఆర్ఓసి నందు ఈపీ ఆపరేటర్ గా గత 27 సంవత్సరాలు విధులు నిర్వహించి నేడు పదవి విరమణ పొందుతున్న సాలార్ షరీఫ్ ను ఏఐటీయూసీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.సింగరేణి తల్లి వడిలో సేవలు నుంచి అతని కష్టసుఖాలను మనతో పంచుకొని మనలో ఒకరిగా ఎన్నో రోజులు పని చేసి మంగళవారం పదవి విరమణ పొందుతున్న షరీఫ్ కి ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ పర్యవేక్షణ లో పిట్ కార్యదర్శి నరసింహా రావు లు ఘనంగా సన్మానించడం జరిగినది .ఈ కార్యక్రమానికి బ్రాంచ్ కమిటీ పిట్ కమిటీ ఇతర కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొని



కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## కల్లూరు మండల తహాశీల్దార్‌గా కె.బ్రహ్మేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

**కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త:**

కల్లూరు మండల తహాశీల్దార్ గా కె. బ్రహ్మేశ్వరరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గత ఆరు నెలల క్రితం ట్రాన్స్ఫర్ కొరకు కలెక్టర్ ను కోరగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీలలో పులి సాంబశివుడు ఖమ్మం బదిలీ అయ్యారు. ఈ స్సదర్భంగా కల్లూరు నూతన తహాశీల్దార్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్ రావు, పెద్ద బోయిన శీను, వాడేపల్లి లాలు, రాజబోయిన శీను, తోట సుబ్బారావు



తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.

## బదిలీపై వెళ్తున్న విజేందర్‌కు వీడ్కోలు సన్మానం...

**- విజేందర్ ను సన్మానించిన జే.వి.ఆర్ పిఓ ప్రహ్లాద్..**

**సత్తుపల్లి మార్చి 31 ప్రభాతవార్త:**

సత్తుపల్లి ఏరియా జలగం వెంగళరావు ఉపరితల గనిలో సెక్యూరిటీ జమేదర్ గా సుమారు మూడు సంవత్సరాలు విధులు నిర్వహించి సెక్యూరిటీ జూనియర్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది మణుగూరు ఏరియాకు బదిలీపై వెళుతున్న బందెల విజేందర్ ను జే.వి.ఆర్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించి విలువైన జ్ఞాపికను అందజేశారు. అనంతరం విజేందర్ కు ఎస్.అండ్ పి.సి సెక్యూరిటీ సిబ్బంది జ్ఞాపికను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో బందెల విజేందర్ కార్యదీక్షత అమోఘం అనిప్రశంసించారు. విజేందర్ కు విధులపట్ల ఉన్న అంకిత భావం, ఉన్నత అధికారుల పట్ల వ్యవహరించే తీరు వర్ణనాతీతం అని అభివర్ణించారు. మంచి స్వభావం కలిగిన వ్యక్తికి దైవం ప్రతి సమయంలో సహాయంగా ఉంటాడని, బదిలీపై వెళుతున్న ప్రాంతంలో



మంచి పేరుతో పాటు మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఎస్.ఓ.ఎం రాజేశ్వరరావు, ఎస్.ఓ గోవింద్, ఇంజనీర్ జగదీష్, సంక్షేమ అధికారిణి కావ్య, ఏ.ఐ.టీ.యూ.సీ నరసింహారావు, సూర్య ప్రకాష్,దారభీమయ్య,సెక్యూరిటీ జూనియర్ ఇన్స్పెక్టర్ టి.వెంకటేశ్వర్లు, జమేదర్ లు రాజేశం, దేవదాసు యాక్టింగ్ జమేదర్ లు ఎన్. శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రావు, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ ఏ.వెంకటేశ్వర్లు, మోహన్ రావు, ఆర్.వి.ఆర్ రాజు, జోసెఫ్, కె.ఎస్.వి.వి నారాయణ, కనకయ్య, రత్నం, రాంబాబు, ఆయాజ్, సుభాని, బాజిత్, సంజీవ్, ఈ.శ్రీనివాసరావు, సూర సురేష్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు గుర్రం రామకృష్ణ, కొక్కెరగడ్డ నగేష్ అధిక సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

**నేలకొండపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:**

ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత అరైవ్,అలైవ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం నేలకొండపల్లి నందు స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఆటో యూనియన్, మార్కెట్ యూనియన్లు, యువకులు, విద్యార్థులు, ప్రజల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురు





చూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలందరి భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనల పై జరిమానా విధించడం తిరిగి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటారని ఉద్దేశ్యమేనని అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాద రహిత జిల్లాగా నిర్మించేందుకు సమావేశానికి వచ్చిన అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టంగా స్పష్టం చేశారు. ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్ గా గుర్తించి నగదుతో ప్రోత్సాహిస్తుందని, పోలీసులు గౌరవం అందిస్తున్నారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల జరగకుండా వేగం నియంత్రణ సూచిక బోర్డులను పోలీస్ కమిషనర్ స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్ ను వివిధ గ్రామాల సర్పంచులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, నేలకొండపల్లి ఎస్ఐ పి.సంతోష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కట్టుకోల నాగార్జున, బోయిన వేణు, వల్లాల రాధాకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఏటుకూరి రామారావు, కొలికపొంగు సీతారాములు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల నరేష్, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రిస్టియన్స్ కు ఎస్సీ రిజర్వేషన్ యథావిధిగా కొనసాగించాలి.

**తిరుమలాయపాలెం, మార్చి 31 (ప్రభాత వార్త)**

తిరుమలాయపాలెంలో దళిత క్రిస్టియన్స్ కు ఎస్సీ రిజర్వేషన్ హోదా కల్పించాలని, ఈ అంశంపై సుప్రీంకోర్టు పునర్‌పరిశీలన చేసి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని ప్రజా సంఘాల జేఏసీ పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు మందండి ఇజ్రాయిల్ మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మతం మారినంత మాత్రాన కులం మారదని, కుల వివక్ష కూడా అంతరించిపోదని వారు పేర్కొన్నారు. దళితులు క్రిస్టియన్ మతాన్ని స్వీకరించినప్పటికీ వారు ఎదుర్కొంటున్న సామాజిక వెనుకబాటు, వివక్ష, అణచివేత యథాతథంగానే కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ హోదాను రద్దు చేయడం బాధాకరమని, ఇది



రాజ్యాంగబద్ధ హక్కులపై దెబ్బ కొట్టినట్లేనని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోవాలని ఎక్కడా లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగం కులానికి, మతానికి ప్రత్యక్ష సంబంధం లేదని చెబుతోందని, అందువల్ల దళితులు క్రిస్టియన్ అయినా వారిని ఎస్సీలుగానే పరిగణించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రత్యేక చట్టం తీసుకువచ్చి దళిత క్రిస్టియన్లకు ఎస్సీ రిజర్వేషన్ హోదా కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత క్రిస్టియన్లకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డికోపుల రాజు, టేకుమట్ల బాబు, పప్పుల విజయ్ కుమార్, ఉండేటి ధర్మరాజు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు గొర్రెపాటి వీరస్వామి, నూక తొట్టి సాల్మన్ రాజు, పప్పుల శ్రీనివాసరావు, కామల్ల వీరయ్య, కొప్పుల బాబి, కాసి మల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శం తిరుపతిరావు

**తిరుమలాయపాలెం, మార్చి 31 (ప్రభాత వార్త)**

ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావానికి ముదిగొండ తిరుపతి రావు ఆదర్శంగా నిలిచారని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ రావు తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు కే. బిక్షం అన్నారు. మంగళవారం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముదిగొండ తిరుపతిరావు పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడు దశాబ్దాల పాటు ఎన్నో పాఠశాలల్లో సేవలందించి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన గొప్ప ఉపాధ్యాయుడిగా తిరుపతి రావు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. జూలూరుపాడు మండలం నల్లబండబోడు పాఠశాలలో సెకండ్ గ్రేడ్ టీచర్‌గా ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన ఆయన అంచెలంచెలుగా ఎదుగుతూ 1997 నుంచి 2003 వరకు కొమ్ముగూడెం పాఠశాలలో, 2003 నుంచి 2011 వరకు తల్లాడ మండలం ఎంపీపీఎస్ తల్లాడ పాఠశాలలో, 2011 నుంచి 2025 వరకు ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు ఎంపీపీఎస్ పాఠశాలలో సేవలందించారు. అనంతరం రఘునాథపాలెం మండలంలో విధులు నిర్వహించి, 2025లో బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొంది పిండిప్రోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా గ్రామంలో ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు విశేషంగా శ్రమించారన్నారు. విద్యార్థుల పట్ల ప్రేమ, సహచర ఉపాధ్యాయులతో అనుబంధం, సమాజం పట్ల బాధ్యతతో తిరుపతి రావు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయన పదవీ విరమణ పొందడం సంతోషకరమైనదే



అయినా, పాఠశాలలో ఆయన లేని లోటు ఎప్పటికీ ఉంటుందని అధ్యాపకులు, విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారని పేర్కొన్నారు. అనంతరం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. వీడ్కోలు సభకు పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామవరపు బాబు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో టిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి జె నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త, ఉప సర్పంచ్ చామకూరి రాజు, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాటిమీదగుంపు లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కారేపల్లి: మార్చి 31 ప్రభాతవార్త** పాటిమీద గుంపు గ్రామపంచాయతీలో మంగళవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ గుగులోతు సుజాత ప్రారంభించారు రూ 3 లక్షలతో బచ్చలి బుజ్జమ్మ ఇంటి నుండి భాస్కర్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులను చేపట్టినట్లు సర్పంచ్ సుజాత సంతోష్ తెలిపారు. గ్రామపంచాయతీలో ప్రాధాన్యత క్రమంలో పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సహకారాలతో చేయనున్నట్లు ఆమె తెలిపారు




## రేపు పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్న మాజీ ఎమ్మెల్యే కందాళ

**తిరుమలాయపాలెం, మార్చి 31(ప్రభాత వార్త)**



పాలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నేడు నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, రూరల్ మండలాల్లో పర్యటించనున్నట్టు కందాళ క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు, గోల్ తండా, హస్నాబాద్ గ్రామాలలో పర్యటించి పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించినట్టు వారు తెలిపారు. అనంతరం ఖమ్మం రూరల్ లో జరుగు శుభకార్యాలకు హాజరవుతారని వారు తెలిపారు. ఈ పర్యటనలో తిరుమలాయపాలెం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరవాల్సిందిగా మండల అధ్యక్షులు వీరన్న కోరారు.

## ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం



**తిరుమలాయపాలెం, మార్చి 31(ప్రభాత వార్త)**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత అరైవ్ అలైవ్ ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఆటో యూనియన్ కార్మికులు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్మాత్మకంగా రూపొందించిన రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు.

## ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి న మోహన్ నాయక్

**కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:**



బిజెపి రాష్ట్ర నాయకులు, ఎంపీ ఈటె లరాజేందర్ ను బిజెపి జిల్లా నాయకులు ధరావత్ మోహన్ నాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఈటెలకు పార్టీ కార్యకలాపాలతో పాటు, సామాజికంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మోహన్ నాయక్ వివరిం చారు. దీంతో ఎంపీ ఈటెల రాజేందర్ మోహన్ నాయక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధరావత్ సురేష్ నాయక్, పలువురు కమలం శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు..



**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి..**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, గ్రామసభ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం..**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డుసభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ..డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ, ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలని అన్నారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షి స్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు...సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు. గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు... అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. పట్టణాలలో జరిగే సభలకు స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయలక్ష్మి ,, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిఎం పదవీ కాలం పొడిగింపు !?

**తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో ఆసక్తికర సన్నివేశాలు**

**వ్యతిరేకించిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం**

**మార్చి చివరిరోజంతా టెన్షన్ టెన్షన్**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

తెలంగాణా ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ పదవీకాల పొడిగింపు అంశం గడచిన నెలరోజులకు పైగా అనేక మలుపులు తిరుగుతూ మధుబాబు సస్పెన్స్ థ్రిల్లర్ నవలను మరిపించింది. మార్చి 31 న ఈయన రిటైరవ్వాల్సి ఉండగా.,ఎక్స్‌టెన్షన్ కోసం హైలెవెల్ ప్రయత్నాలు మొదలైతే.,దీన్ని ఫెడరేషన్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తీవ్రంగా వ్యతిరేకించడం ఆయిల్‌ఫెడ్ గ్రూపుల్లోని సభ్యులందరికీ తెలిసిన విషయమే. సంఘ అధ్యక్షులు బి రాజేశం.,17.03.2026 తేదీన ముఖ్యమంత్రికి దీనిపై నేరుగా రిప్రజెంట్ చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఎక్స్‌టెన్షన్ ఇవ్వరాదంటూ.,అందుకు గతంలో అశ్వారావుపేట ఫ్యాక్టరీలో సాగిన ఆసక్తికర నేపథ్యాన్ని గుర్తుచేశారు. పైగా యుఓ నోట్: నెంబర్: 506/జనరల్..ఎన్అండ్‌సి/2024 తేదీ: 25.03.2025 ద్వారా తెలంగాణా ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సర్వీస్ కొనసాగింపు కు వ్యతిరేకంగా ఇచ్చిన ఉత్తర్వుని జోడించారు. దరిమిలా ఫెడరేషన్‌లోని "ఓ కీలక కేంద్రం" ఈ ప్రయత్నాలకు ప్రత్యక్ష మద్దతునిచ్చింది. పర్యవసానంగా రెండు అధికార కేంద్రాల మధ్యన ఆధిపత్యపోరు ఏదైనా కనిపించకుండా రేగుతున్నదా అనేస్థాయిలో లాబీయింగ్ సాగినట్లు ఫెడరేషన్ వర్గాల్లో చర్చజరిగింది. మార్చి 31 న ఏం జరుగుతుందోననే ఆసక్తి అందరి మెదళ్ళనీ తొలిచింది. ఇంతలో ఆ శుభ ఘడియ రానేవచ్చింది. పదవీ కాలం పొడిగిస్తారా లేక కొత్త జనరల్ మేనేజర్ వస్తారా అనే సందిగ్ధం సాయంత్రం దాకా సాగింది. ఈ వార్త రాసే సమయానికి అంటే రాత్రి 8.39 నిముషాలకు హైద్రాబాద్ నుంచి ఓ వార్త వచ్చింది. జిఎం రిటైర్‌మెంట్ ప్రక్రియ అధికారికంగా పూర్తయిందని.,కాకపోతే తిరిగి "ఔట్‌సోర్సింగ్" మార్గాన్ని ఎంచుకుంటున్నారని తెలిసింది. ఇదెంతవరకూ నిజమో ఇప్పటికైతే తెలియదు గానీ.,ఏది ఏమైనా ఓ ప్రధాన కీలక కేంద్ర పట్టుదలే నెగ్గిందనుకోవాలి. ఔట్‌సోర్సింగ్ కి అవకాశం లేనందునే ఇదివరకూ రాజశేఖరరెడ్డి సర్వీస్‌లో కొనసాగలేకపోయారనే ప్రస్తావన ఇప్పుడు తెరమీదకొస్తున్నది.

# ఆర్ అండ్ బి శాఖకు అంకితమైన తానేశ్వర్

**నిబద్ధతతో పనిచేసి అందరి హృదయాల్లో నిలిచిన ఉద్యోగి...**

**ఈ ఈ రిటైర్డ్ సమావేశంలో ఖమ్మం ఎస్ ఈ ఈ యాకూబ్...**

**సత్తుపల్లి మార్చి 31 ప్రభాత వార్త**

ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహిస్తుంటారు సహజం కానీ సత్తుపల్లి డివిజన్ ఆర్ అండ్ బి ఈ ఈ గుడిపుడి తానేశ్వర్ మాత్రం అందుకు భిన్నంగా 24/365 రోజులు ఆర్ అండ్ బీ శాఖకు అంకితమై నిబద్ధతగల అధికారిగా పేరు తెచ్చుకొని తోటి ఉద్యోగుల అందరి హృదయాల్లోనిలిచిపోయారని ఖమ్మం ఆర్ అండ్ బి సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ యాకూబ్ అన్నారు. ఆర్ అండ్ బి ఈ ఈ గుడిపూడి తానేశ్వర్ పదవీ విరమణ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఆర్ అండ్ బి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ



కార్యక్రమాన్ని కి ముఖ్యఅతిథిగా ఎస్ఈఈ యాకోబు హాజరై మాట్లాడుతూ విధి నిర్వహణలో తానేశ్వర్ బాధ్యతగల ఉద్యోగిగా విధులు నిర్వహించే వారిని తాను ఎప్పుడూ ఫోన్ చేసిన కార్యాలయంలో ఉన్నాఅని, లేదా ఫీల్డ్ లో ఉన్నానని చెప్పేవారని ఈ వయసులో అంత బాధ్యతగా పని చేసే ఉద్యోగిని తానేశ్వరుని మాత్రమే చూసానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రిటైర్డ్ అనంతరం ఆయన ఆర్ అండ్ బి శాఖకు అందించినట్లుగా తన కుటుంబానికి కూడా ఆ



విధంగా సేవలు అందించాలని అవసరమైనప్పుడు ఆర్ అండ్ బి శాఖకుసూచనలు సలహాలు అందించాలని యాకూబ్ కోరారు. ఆర్ అండ్ బి శాఖలో అందరి ఉద్యోగుల తో కలిసిమెలిసి ఉంటూ ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ఆదర్శవంతమైన ఉద్యోగిగా తానేశ్వర్ పేరు తెచ్చుకున్నారని ఆర్ అండ్ బి ఈ ఈలు పవార్, బషీర్, యుగంధర్, ఎన్ హెచ్ డి ఈ ఈ సూరిబాబు లు అన్నారు. తనను ఆర్ అండ్ బి శాఖలో ఎంతో గౌరవంతో చూసి ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేసి అభిమానించిన తోటి ఉద్యోగులందరికీ రిటైర్డ్ అవుతున్న ఈ ఈ జీ తానేశ్వర్ అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. అనంతరం రిటైర్డ్ అవుతున్న ఈ ఈ తానేశ్వర్ సతీమణి ఉమా దంపతులను ఖమ్మం ఎస్సీ యాకూబ్, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సత్యనారాయణ రెడ్డి, ఒగ్గు శ్రీధర్ రెడ్డి, ఎం రామారావు, ఆర్ అండ్ బి ఏ ఈ,నాగేశ్వరరావు, సిబ్బంది అయోధ్య, ప్రకాష్ రావు,తదితరులు తోపాటు నూతనంగా సూర్యాపేట జిల్లా నుంచి వచ్చి జాయిన్ అయిన ఈ ఈ సీతారామయ్య లు ఘనంగా బొకేలులిచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యం: పోలీస్ కమిషనర్




ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అందులో భాగంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఆటో యూనియన్, మార్కెట్ యూనియన్లు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో శ్రీకర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానా విధించడం తిరిగి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటారని ఉద్దేశ్యమేనని అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాద రహిత జిల్లాగా నిర్మించేందుకు సమావేశానికి వచ్చిన అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టంగా స్పష్టం చేశారు.ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్‌గా గుర్తించి నగదుతో ప్రోత్సాహిస్తుందని, పోలీసులు గౌరవం అందిస్తు న్నారని ఈ సందర్భంగా తెలిపారు.రోడ్డు ప్రమా దాల జరగకుండా వేగం నియంత్రణ సూచిక బోర్డులను పోలీస్ కమిషనర్ స్వయంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుపతిరెడ్డి ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.



## గ్రీన్ ఫీల్డ్ హైవే ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

వైరా మండలం గ్రీన్ ఫీల్డ్ హైవే ను విబీతి। ప్రాజెక్టు మేనేజర్ దివ్య తో కలిసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. త్వరలో గ్రీన్ ఫీల్డ్ హైవేప్రారంభమవుతున్న నేపథ్యంలో సోమవరం గ్రామం నుంచి వైరా పట్టణం రింగ్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. వైరా రింగ్ రోడ్ సెంటర్ నందు రోడ్డు ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగాఉండాలని,వాహనదారులు సీట్ బెల్ట్ ,హెల్మెట్లు ధరించాలని,మైనర్లకు వాహనాలుఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దని సూచించారు.కార్యక్రమంలో వైరా ఏసీపీ సారంగపాణి, సిఐ వెంకటప్రసాద్, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ విరమణ పొందిన వారు. కోడె త్రాచు, ఎస్ఐ. మదార్, ఎస్ఐ. భీమా, ఎస్ఐ. పుల్లారావు, ఎస్ఐ.వి. చార్యులు, ఏఎస్సై. హరిబాబు,ఏఆర్ఎస్సై. బాబు రెడ్డి, హెచ్‌సీ. జాన్ (హోంగార్డ్)

ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హోంగార్డు అధ్యక్షులు బంకా శ్రీను, కంపెనీ కామాండర్ ని.వెంకటేశ్వర్లు, డి రమేష్ , డి రవి ,ద్రి. నాగరాజు, నాగరాజు పాల్గొన్నారు.

## ఆందోళనలో అన్నదాత

### రాష్ట్రంలో అకాల వర్షాలు

### మారిన వాతావరణం

### ప్రారంభమైన వరి కోతలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రతి సంవత్సరం పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో రైతులు నష్టపోతున్నారు. వానాకాలంలో వరి పంట కోతకు వచ్చే సమయానికి తుఫానులు రావడంతో వరి పైర్లు నీట మునిగి రైతులు నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. యాసంగి పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో పాటు ఈదురు గాలులు రావడంతో అన్నదాత మరింత నష్టపోతున్నారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ పరిస్థితులు ఎదుర్కొంటున్న అన్నదాతకు అవస్థలు తప్పడం లేదు. రెండు రోజులుగా రాష్ట్రంలో వాతావరణం మారింది. పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపద్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా వాతావరణంలో మార్పు వచ్చింది. తేలికపాటి గాలులు వీచడంపాటు సన్నటి జల్లులు పడుతున్నాయి. వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొనడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. చేతికి వచ్చే పంట నీటి పాలు అవుతుందేమోన ని ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాసంగి సీజన్లో తొమ్మిది లక్షల ఎకరాల పైచిలుకు వరి సాగు చేశారు. సూర్యాపేట జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల పైచిలుకు వరి సాగు చేశారు. యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేసుకునేందుకు అధికార యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేసింది. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో నాలుగు లక్షల పైచిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేసి అందుకు అనుగుణంగా దొడ్డు, సన్నధాన్యం కొనుగోలుకు వేరువేరుగా కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పు రావడంతో అకాల వర్షాలు వస్తాయేమోనని అన్నదాత ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి అంతా బూడిదలో పోసిన పన్నీర్ అవుతుందని ఆవేదన చెందుతున్నారు. వాతావరణం లో మార్పుతో వరి పొలాలకు దోమపోటు, అగ్గి తెగులు సోకడంతో వేల రూపాయలు ఖర్చు చేసి తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకున్నారు. దీంతో పెట్టుబడి పెరిగింది. ప్రభుత్వం ఒక ఎకరానికి మాత్రమే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించింది. రైతులే సొంతంగా పెట్టుబడి పెట్టుకుని యాసంగి వరి సాగు చేశారు. ఆరుగాలం కష్టికి పంటను పండించగా వాతావరణం మారడంతో పరిస్థితి ఏంటా అని వాపోతున్నారు. వ్యవసాయ బోర్లు, బావులు ,కింద కూడా వరి సాగు చేశారు. ఫిబ్రవరి మాసంలోనే భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో పంటలు ఎండిపోకుండా రైతులు ఎన్నో చర్యలు తీసుకున్నారు. రాత్రి పగలు లు పొలాల వద్ద కాపలా ఉండి పొలాలకు నీళ్లు పెట్టారు. ఇది ఇలా ఉండగా మామిడి, నిమ్మ తోటలో రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే స్వల్పంగా గాలులు వీస్తున్న నేపథ్యంలో మామిడి పిందెలు నేల రాలుతున్నాయి. నిమ్మకాయలు కూడా నేల రాలుతున్నాయి. ముందస్తు యాసంగి వరి సాగు చేసిన రైతులు వరి పొలాలు కోసి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. యంత్రాలను వినియోగించి యుద్ధ ప్రాతిపదికపై ధాన్యాన్ని ఇంటికి తరలించే పనిలో నిమగ్నమయ్యారు. యంత్రాలను వినియోగించి త్వరితగతిన వ్యవసాయ పనులు పూర్తి చేసుకుంటున్నారు.

## గ్రామ,మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 31

గ్రామ, మున్సిపల్ వార్డు సభల నిర్వహణ విషయమై మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ,మండల స్థాయి అధికారులతో ఇదే విషయమై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామ, మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ఈ గ్రామ,వార్డు సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, తదితరులు అందర్నీ ఆహ్వానించాలన్నారు. గ్రామ సభలో వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలి . గ్రామసభకు హాజరయ్యే వారికి అవసరమైన టెంటు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయాలని, ఆయా పథకాల కింద లబ్ధిదారులను గుర్తించి వారి ద్వారా వారు పొందిన లబ్ధిపై మాట్లాడించాలన్నారు. గ్రామసభల నిర్వహణ వివరాలన్ని రిపోర్టు రూపంలో డాక్యుమెంటేషన్ చేసి పంపించాలి. గ్రామసభ సక్రమ నిర్వహణకు గాను ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, గ్రామ సభకు సంబంధించి గ్రామ అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలి.